జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :02 పేజీలు 8 వెల : 5 ఆదివారం 02 నవంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్


UM TV

Contact : 94401 40418, 63038 17489



3నుంచి మెట్రో వేళల్లో మార్పులు

# వైకాపా ఓ పెద్ద ఫేక్ పార్టీ



**వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా**

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణిలో చంద్రబాబు**

ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా..? అని ఆగ్రహించారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉందని... ఓ ఛానల్ కూడా ఉందని... కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి తమకు ఛానల్ లేదని, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు.

**సత్యసాయి:** వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీకి ఏమీ దొరకటం లేదని.. వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా చేశారు. శనివారం సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారని ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. సాక్షిలో గుండెపోటు అని వస్తే తానూ నమ్మేశానని.. తానెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయని స్పష్టం చేశారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్‌ని దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగేశారని... ఆధారాలు చెరిపేశారని విమర్శించారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారని మండిపడ్డారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యామని చెప్పుకొచ్చారు. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారని విమర్శించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా..? అసలు వారికి పార్టీగా ఉండే అర్హత ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని స్పష్టం చేశారు. రాయలసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశానని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. అందుకే నక్సల్స్ అలిపిరిలో తనపై క్లైమోర్‌మైన్స్ పేల్చారని చెప్పుకొచ్చారు. నేరస్తులే రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అండతో నేరాలు చేస్తూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరదీశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారని తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపైనా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఓ లేఖ రాస్తానని చెప్పుకొచ్చారు. పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మరో ఘటనలో కమ్మ కాపు మధ్య కుల విద్వేషాలు రగిల్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్లు నిద్రలేస్తే చాలు దుష్ప్రచారానికి తెగబడుతూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి రోజూ తమ ప్రభుత్వంపై బురద వేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇక ఏమాత్రం ఉపేక్షించబోనని... అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయని... అన్నిటినీ బయటపెడతామని హెచ్చరించారు.



2వ

# ఇది ఊహించని దుర్ఘటన

# కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

మానవమేధస్సుకు అది సరితగేది కానేకాదు

సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రచారం తగదు

రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో

ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న న్యాయమూర్తులు

అమరావతి రాజధాని రైతుల పోరాటం అద్వితీయం

విట్ స్నాతకోత్సవంలో విశ్రాంత జస్టిస్ ఎన్‌వి రమణ



2వ



2వ

## పాక్‌కు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ది ముందునుంచీ ఇదే ధోరణి

ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2వ

కాంగ్రెస్ అభయహస్తం కాదు...

## భస్మాసుర హస్తం

జూబ్లీహిల్స్ ప్రచారంలో ఎంపి రఘునందన్



2వ

కాంగ్రెస్ అభయహస్తం కాదు...

భస్మాసుర హస్తం

జూబ్లీహిల్స్ ప్రచారంలో ఎంపి రఘునందన్

# కారు షెడ్డుకు పోయింది...

బిల్లా రంగాలు ఆటో ఎక్కారు

బోరబండలో సిఎం రేవంత్ కార్నర్ మీటింగ్



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభివృద్ధి తదితర అంశాలతో పాటు బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్ ను మంత్రి చేసి మాట నిలబెట్టుకున్నానని అన్నారు. కారు షెడ్డుకు పోయింది, బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బీఆర్ఎస్ కాదా అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించండని సీఎం రేవంత్ అన్నారు. తాడు బొంగరం లేని బీజేపీ ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని.. ఆడబిడ్డలకు ఫ్రీ బస్సు ఇస్తే బీఆర్ఎస్ కు కడుపు మండుతోందని.. ఆడబిడ్డలు పైసా లేకున్నా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని అన్నారు సీఎం రేవంత్.



# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి

హైదరాబాద్:తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



2వ

## అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం

ఐదేళ్ళు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర

బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం

కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన

ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు

మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



2వ



2వ

## దేశ బలోపేతానికి యువతదే బాధ్యత

వేమన వర్శిటీ విద్యార్థులతో వెంకయ్యనాయుడు

ఉదయం

## 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు



హైదరాబాద్:ఈ నెల 3 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్ని టెర్మినల్స్‌లో అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం ఉంటుందని మెట్రో రైలు యాజమాన్యం తెలిపింది.
ప్రస్తుతం అమల్లో ఉన్న మెట్రో రైలు వేళలు గమనిస్తే.. సోమవారం నుంచి శుక్రవారం: ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11.45 వరకు., శనివారం: ఉదయం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు., ఆదివారం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు. సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

## పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు



హైదరాబాద్: పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

## కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

అమరావతి: కృత్రిమ మేధ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఏఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ మేధస్సుకు ఒక సాధనం మాత్రమేనని స్పష్టం చేశారు. పూర్తిగా ఏఐ మీద ఆధారపడితే మానవ ఆలోచనా శక్తిని కోల్పోతామన్నారు. కృత్రిమ మేధస్సును భావోద్వేగాలతో సమతుల్యం చేయకుంటే మానవ జీవితం, గౌరవం కూడా వస్తువులా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక రాజధాని అమరావతి గురించి మాట్లాడుతూ..కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రో÷-డెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్ర్యం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలన అనేది నిరంతర పక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం



హైదరాబాద్: అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో
పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ్గ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళు ్తన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్పారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ్గ÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే



హైదరాబాద్: అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ స్ ప ా క ర ి ం చ ి ం ద ని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు.
బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# ఇది ఊహించని దుర్ఘటన



తొక్కిసలాటపై పండా తీవ్ర ఆవేదన





శ్రీకాకుళం: కాశీబుగ్గ ఘటనపై ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండా తీవ్ర ఆవేదన చెందారు. ఈ ఘన తనను తీవ్రంగా కలచివేసిందని, ఇలా జరుగుతుందని అస్సలు ఊహించలేదని ఘటనపై స్పందించారు. సాధారణంగా ఆలయానికి రెండు వేల మంది వరకు భక్తులు వస్తుంటారని, ఇంత పెద్ద సంఖ్యలో వస్తారని ఊహించలేదని తెలిపారు. 'భక్తులకు ప్రసాద వితరణ చేసి పంపిస్తాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు. ఇంత మంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదు' అని అన్నారు. ఆలయంలోనే హరిముకుంద్ పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. అనంతరం బాధితులు చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వెళ్లారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలను పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆలయ ఆవరణలోనే హరిముకుంద్‌పండా కూడా ఉన్నారు. కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో
తొక్కిసలాట జరిగి.. 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. బాధితులను ఇప్పటికే పలు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ: ..శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

**క్షతగాత్రుకలు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**

అమరావతి: శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కార్తీక మాసంలోని ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను.. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం..

## నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

కరీంనగర్: జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జాగృతి జనం బాట పాదయాత్ర జిల్లా పరిధిలోఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని పేర్కొన్నారు. నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. ప్రజల కోసం, సమాజం కోసం నా గొంతు వినిపిస్తూనే ఉంటానని కవిత స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం అన్ని వర్గాల వారినీ కలుపుకొని ముందుకు సాగుతున్నాం. విద్య, వైద్యం వంటి కీలక అంశాలు ఇంకా జనాల మధ్య లోతుగా చేరాల్సి ఉందని కవిత తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడడంలో మాజీ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేసిన ఆమె, ఆర్టీసీ విభాగంలో ఉన్న సమస్యలపై విప్లవాత్మక ఆలోచన అవసరమని సూచించారు. సామాజిక తెలంగాణను సాకారం చేయడం మనందరి బాధ్యతని అన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా రావడానికి మనం అందరం కృషి చేశాం. కానీ కరీంనగర్ జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని వ్యాఖ్యానించారు. పంటనష్టంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు చనిపోతే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గురుకుల పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో మైనారిటీ సమస్యలను పట్టించుకోవాలి. మైనారిటీ అభివృద్ధికి కనీసం రూ.2,000 కోట్లు కేటాయించాలి. ఎన్నికలు సమీపించాకే మైనారిటీల గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. తన రాజకీయ పరిస్థితిపై స్పందిస్తూ కవిత ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు.. నేను ఫ్రీ బర్డ్‌ని. పర్యావరణ పరిరక్షణను మా జాగృతి ప్రాధాన్యంగా తీసుకుంటుంది. తెలంగాణలో రాజకీయ శూన్యత నెలకొంది, ప్రజల గొంతుకగా మారబోతున్నాం అని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో పంటనష్టం జరిగినా, అక్కడి ఎమ్మెల్యేలు స్పందించలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు కార్మిక చట్టాలపై స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ప్రభుత్వం నిశ్శబ్దంగా వ్యవహరిస్తోందని కవిత పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవీ రాజీనామా అంశంపై మళ్లీ చైర్మన్, స్పీకర్‌లను కలుస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ అభయహస్తం కాదు... భస్మాసుర హస్తం

హైదరాబాద్: అభయ హస్తం మేనిఫెస్టోలో ప్రజా దర్బార్ ను నిర్వహిస్తాం అన్నారు.. ప్రజా దర్బార్ నిర్వహించడానికే కాంగ్రెస్ కు చేతకాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతి రూ. లక్ష కోట్లు కక్కిస్తాం అన్నారు..? ప్రజలకు పంచుతాం అన్నారు..? ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించిన మొత్తం డబ్బు ఎంతో..? ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో 111 వెనక లక్షల కోట్ల కుంభకోణం అన్నారు.. అది ఏమైందో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ 30 శాతం కమిషన్ సర్కార్ అన్నారు. ప్రస్తుతం ఎంత కమిషన్ నడుస్తుంది ముఖ్యమంత్రి చెప్పాలి? అని నిలదీశారు. కాంగ్రెస్ అభయ హస్తం కాదు.. ఆది భస్మాసుర హస్తమని జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మానిఫెస్టోలో మొదటి పేజీనే అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రం ఒక్క నియోజక వర్గంలో గంటేడు జాగా స్మశాన వాటిక కు ఇవ్వలేదన్నారు. కానీ షేక్ పేట్‌లో కబ్రస్థాన్‌కు ఆగమేఘాల మీద లాండ్ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని కబ్రస్థాన్ లో పెట్టేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.. కంటోన్మెంట్ అభివృద్ధికి రూ.4 వేల కోట్లు ఇచ్చారని ముఖ్యమంత్రి చెబుతున్నారని చెప్పారు.. అవి ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎంఐఎం ఎవరి కోసం ప్రచారం చేస్తుంది.. జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# దేశ బలోపేతానికి యువతదే బాధ్యత

**వేమన వర్సిటీ విద్యార్థులతో వెంకయ్యనాయుడు**

కడప:నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం అత్యవసరమని చెప్పారు. మన మహనీయులు, ముఖ్యంగా నవభారత నిర్మాత సర్దార్ పటేల్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.
యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలని పేర్కొన్నారు. సరళమైన పదాలతో పద్యాల ద్వారా ఆయన బోధించిన జీవిత సత్యాలను ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తి త్వం రూపుదిద్దుకుంటుందని దిశానిర్దేశర చేశారు. యువత మాతృభాష, భారతీయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాగా ఇవాళ ఆయన కడపకు
చేరుకున్నారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ జేసీ అదితి సింగ్, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.

# 3నుంచి నిరవధికంగా కాలేజీల బంద్

**ఫీజు రియంబర్స్‌మెంట్‌పై యాజమాన్యాల అల్టిమేటం**

హైదరాబాద్: ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులపై ప్రభుత్వం ఆదివారం అంటే 2వతేదీలోగా నిర్ణయం తీసుకోకపోతే.. ఈ నెల 3 నుంచి ప్రైవేటు కాలేజీల నిరవధిక బంద్ పాటిస్తామని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై గత 6 నెలలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రస్తుతం రూ.1200 కోట్ల ఇవ్వాలని అడిగాం. మిగిలిన బకాయిల చెల్లింపులపై రోడ్ మ్యాప్ రూపొందించాలని కోరాం. కేవలం రూ.300 కోట్లు ఇచ్చారు.. ఇంకా రూ.900 కోట్లు దీపావళికి ఇవ్వాలని అడిగాం. నవంబరు ఒకటి నాటికి పెండింగ్ బకాయిలు మొత్తం ఇవ్వాలని కోరాం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు అందరినీ కలిశాం. అధికారులు మా విజ్ఞప్తిని పెడచెవిన పెట్టారు. మమ్మల్ని ప్రభుత్వం బెదిరింపులకు గురి చేస్తోంది. మా మీద విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వృత్తి విద్యా కాలేజీలు నవంబర్ 3 నుంచి నిరవధిక బంద్ చేస్తున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి.. రేపటిలోగా మంచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. బంద్ సమయంలో పరీక్షలు వాయిదా వేయాలి. నవంబర్ 6న అన్ని కాలేజీల స్టాఫ్, సిబ్బందితో కలిసి దాదాపు లక్ష మందితో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తాం. నవంబర్ 10 లేదా 11న 10 లక్షల మంది విద్యార్థులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం. ఒకటి.. రెండు కాలేజీలకు ఎందుకు బకాయిలు చెల్లించారు. 10శాతం లంచం తీసుకొని ఇచ్చారా. ఆ కాలేజీలపై విచారణ జరపాలి. అత్యంత ఫ్రాడ్ జరిగే దగ్గర విచారణ జరపాలి. ఎమ్మెల్యేలు, అధికారుల ఇళ్ల ముట్టడి చేస్తాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు కలిగే అసౌకర్యానికి క్షమాపణ చెబుతున్నాం' అని రమేష్‌బాబు తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ప్రజా సేవకుడికి దక్కిన అపూర్వ గౌరవం




మొంథా తుఫాను విపత్తులో శ్రీశైలం నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికపుడు ఆయా గ్రామాల నాయకులను, అధికారులను అప్రమత్తం చేయడం. అన్ని మండలాల్లో స్వయంగా పర్యటించి, చెరువులను, నీట మునిగిన పంట పొలాలను మరియు ఇళ్లను పరిశీలించి ప్రజల కష్టాలను విని వారికి భరోసానిచ్చి అధికారులకు తగు సూచనలు చేస్తూ.. మొంథా తుఫాను తీవ్రతను సమర్థవంతంగా ఎదుర్కొనడంలో ఎమ్మెల్యేగా తనవంతు విశేష కృషి చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారిని అభినందిస్తూ.. నేడు ఉండవల్లి లోని క్యాంప్ కార్యాలయం నందు ఘనంగా సత్కరించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు.

## ఆత్మకూరు అర్బన్ సీఐ రాముకు సీఎం సత్కారం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మొంథా తుఫాన్ సమయంలో నిస్వార్థ అంకితభావ సేవలకు సీఎం ప్రశంస. ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఐ రాముకు గౌరవ సత్కారంప్రజల భద్రత కోసం రాత్రింబవళు ్ళ శ్రమించిన సీఐ రాము. సిద్దాపురం చెరువు, భవనాసి నది, వడ్ల రామాపురం చెరువు ఉప్పొంగే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడంలో సీఐ రాము కీలకపాత్ర. వరద ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, విపత్కర పరిస్థితుల్లో నిస్వార్థ సేవలతో ప్రజల మనసు గెలుచుకున్న రాము

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చెరువు తాండలో కోటి సంతకాల కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీకారం చుట్టారు. శనివారం రోజున మండల పరిధిలోని గల చెరువు తాండ గ్రామంలో తుగ్గలి మండల జడ్పిటిసి పులికొండ నాయక్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,స్వామి నాయక్,రాము నాయక్ లు గ్రామ ప్రజల ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన ప్రజల ఆరోగ్యం కు భద్రత లేకుండా పోతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు మరియు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పెద్ద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని,ఫీజుల భరించలేక పేద ప్రజలకు భారమవుతుందని, నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో లేకుండా పోతుందని,ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని వారు ప్రజలకు తెలియజేసి ప్రజల నుండి సంతకాలను సేకరించారు. కోటి సంతకాల కరపత్రాలను సేకరించి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు అందజేసి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేసే విధంగా చర్యలు చేపడతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, చెరువు తాండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## డివిజన్ స్థాయి క్రీడా పోటీలలో సత్తా చాటిన తుగ్గలి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో జరిగిన డివిజన్ స్థాయి క్రీడా పోటీలలో మండల కేంద్రమైన తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పత్తికొండ డివిజన్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నందు తుగ్గలి విద్యార్థులు ఖోఖో,కబడ్డి పోటీలలో,800 మీటర్ల లాంగ్ జంప్ లో రేణుక మొదటి స్థానం కైవసం చేసుకుని జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పిడి చందు నాయక్ తెలియజేశారు. బాలుర విభాగంలో అండర్ 17 నందు అరుణ్,రంజిత్, రామ్మోహన్,పవన్ ప్రకాష్ రెడ్డి, బాలికల విభాగంలో అండర్ 17 నందు పవిత్ర లక్ష్మి,సమీరా,శిరీష,కబడ్డీ పోటీలలో అండర్ 17 మానస,ఖో ఖో అండర్ 14 విభాగంలో కార్తీక్,కిరణ్,రేణుక, మహాలక్ష్మి,వర్షిణి జిల్లా స్థాయి కి ఎంపిక కావడం జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్ తెలియజేశారు. పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగస్టిన్,ఉపాధ్యాయ బృందము అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సుధాకర్ గౌడు,అలీ,గంగావతి,రంగ,రాము,సుంకన్న, నారాయణ,భీమేశ్వర్,సౌభాగ్య,నూర్జహాన్, నాయుడు,వ్యాయామ ఉపాధ్యాయుడు పాండురంగరాజు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇస్రో చైర్మన్ నారాయణన్



**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి నవంబర్ 01**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం ఇస్రో చైర్మన్ నారాయణన్ ఆలయం కు విచ్చేశారు. ముందుగా వీరికి దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవారి ని దర్శించుకుని గురు దక్షిణామూర్తి వద్ద వేద పండితుల ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటం తీర్థ ప్రసాదాలు ఆలయ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్,అందజేశారు. ఆలయ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న వంతల నాగేశ్వరరావు

**అరకులోయ ఉదయం న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా నెలవారి పెన్షన్ పథకంలో భాగంగా శనివారం అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు శుక్రపుట్టు గ్రామంలో పర్యటించి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ అందజేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని అన్నారు వారి కుటుంబ యోగక్షేమాలు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతినెల సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా లేదా అంటూ ఆరా తీశారు ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నట్లు నాగేశ్వరరావు కు లబ్ధిదారులు తెలిపారు ఈ సందర్భంగా వంతల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం నేరుగా లబ్ధిదారులకు ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఉదయం 6 గంటల నుండి సచివాలయం ఉద్యోగులు ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని చేపడుతున్నారు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు విభిన్న ప్రతిభవంతులకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టాన్నన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మాజీ సర్పంచ్ బోయిన పోత్తి యువ నాయకులు సాకేరి గోవింద్ వంతాల చంటి సాకేరి బుద్దు మండల నాయకులు గొల్లూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## బద్వేల్ నియోజకవర్గంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఉద్యమించి వాటి ప్రైవేటీకరణను అడ్డుకుంటామని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి హెచ్చరించారు. లి శనివారం బద్వేలు నియోజక వర్గం పోరుమామిళ్ల టౌన్ లో డిగ్రీ కళాశాల విద్యార్థులతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూలిపేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందాలనే ఉద్దేశంతో రూ.8,480 కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు. 2013%-%14లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను ప్రారంభించి వాటిలో 750 ఎంబీబీఎస్ సీట్లను తీసుకొచ్చారని గుర్తుచేశారు. పాడేరు, పులివెందుల మెడికల్ కాలేజీలు సిద్ధమైనప్పటికీ, జాతీయ వైద్య మండలి యాభై సీట్ల చొప్పున ఇవ్వాలనగా అడ్డగించిన చంద్రబాబు విద్యార్థులపై అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు మిగిలిన పది మెడికల్ కాలేజీలను ప్రైవేట్ భాగస్వామ్యానికి ఇవ్వడం దుర్మార్గమని, దీని వల్ల పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని విమర్శించారు. ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో చంద్రబాబు, లోకేష్ ప్రభుత్వ ఆస్తులు, భూములు ౨ లక్షల కోట్ల రూపాయల విలువైనవీ ౨ తమ బినామీలకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. పేదల కోసం జగన్ పనిచేస్తే, కార్పొరేట్ వర్గాలు బినామీల కోసం చంద్రబాబు పని చేస్తున్నారని ఆయన విమర్శించారు. అలిండియా ఓపెన్ కేటగిరీని రద్దు చేయడం ద్వారా ప్రైవేట్ యాజమాన్యాల దోపిడీకి మరింత సులభతరం చేశారని అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన "కోటి సంతకాల సేకరణ" ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని, ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కాలేజీలను కొనసాగించే వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని రవిచంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాశి నాయన మండలం జడ్పీటీసి సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాశ్ రెడ్డి, జిల్లా అనుబంధం విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, రాజీవ్ భాష, గాజులపల్లి రవిచంద్ర రెడ్డి, పార్టీ నాయకులు ఓబుల్ రెడ్డి, రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, నారాయణరెడ్డి, షేక్ మస్తాన్, ఎంపీటీసీ మహబూబ్ పీర్, వార్డు మెంబెర్ హుస్సేన్ పీరా, రామలక్ష్మీరెడ్డి, హుస్సేన్ పీరా జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కార్తీక ఏకాదశితో ఆలయాల్లో రద్దీ

యాదగిరిగుట): కార్తిక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మహా విష్ణువు ఆలయాల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణ్యా మారుమోగాయి. యాదగిరిగుట్టతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. దీనిని చిలుకు ఏకాదశి కూడా అంటారు. దీంతో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని అన్న వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. యాదాద్రితో పాటు రత్నగిరి, నగరంలోని టిటిడి వెంకటేశ్వరాలయాలు, పాతబస్ఈ రంగనాథ ఆలయంలో రద్దీ కనిపించింది. శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, చిన్నదూగం కూడలిలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకునేందుకు కోటబొమ్మాళి, జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమదాలవలస మండల ప్రాంతాల్లోనూ విష్ణు, శివ ఆలయాల్లో ఏకాదశి సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. కార్తిక ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో సుమారు కిలోమీటర్ పొడవునా బారులు తీరారు. కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.

## ఉత్తమ విధులకు ప్రశంసా పత్రాలు

**పత్తికొండ/తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రధానమంత్రి పర్యటనలో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లా కేంద్రమైన కర్నూలు నందు జరిగిన క్రైమ్ మీటింగ్ లో భాగంగా ప్రధానమంత్రి పర్యటనలో భాగంగా ప్రతిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి ఉత్తమ విధులను నిర్వహించిన పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ కు,జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున కు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పత్తికొండ రూరల్ పోలీస్ సిబ్బంది,జొన్నగిరి పోలీస్ సిబ్బంది సీ.ఐ పులి శేఖర్ గౌడ్ కు, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున కు వారు శుభాకాంక్షలను తెలియజేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మా కుటుంబం రుణపడి ఉంటాం.

**మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం**

**(అరకులో ఉదయం న్యూస్/**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ రెండవ కుమారుడు సివేరి సురేష్ కుమార్ కు డిప్యూటీ తాశిల్దార్ గా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో. మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సివేరి అబ్రహం తమ కుటుంబ సభ్యులతో థాంక్యూ సీఎం సార్ అంటూ. నారా చంద్రబాబు నాయుడు చిత్రపట్టాన్ని పూలమాలవేసి పాలాభిషేకం చేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆనాడు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చారని వారు అన్నారు కుటుంబ సభ్యులు బంధువులు అభిమానులు తరలివచ్చి సన్మానించి అభినందించారు

## నూతనంగా ప్రభుత్వ కొలువులు పొందిన ఉపాధ్యాయులకు, పోలీసులకు ఘన సన్మానం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ మరియు ఏపీ పోలీస్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ కొలువులు పొందిన పెండేకల్లు ఆర్ఎస్ పూర్వ విద్యార్థులైన ఉపాధ్యాయులను,పోలీసులను ఘనంగా సన్మానించారు. శనివారం రోజున పెండేకల్ ఆర్ఎస్ నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఐటి డిజిటల్ వింగ్, పెండేకల్ ఆర్ఎస్ యువత తరపున రాజేష్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు రంగస్వామి సమక్షంలో పెండేకల్లు ఆర్ఎస్ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కొలువలు పొందిన అనిత,అపర్ణ,కుమార్,చిన్న హనుమంతు,జలంధర్ నాయుడు, రమేష్ లకు అదేవిధంగా ప్రభుత్వ పోలీసు సర్వీస్ నందు కొలువులు పొందిన ఎస్సై క్రాంతి, కానిస్టేబుల్ సాయి,శివ లకు అరుణ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ప్రభుత్వ కొలువలు పొందడానికి తొలి మెట్టు అయిన పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎన్నటికీ మరువమని, పాఠశాల రుణం తీర్చుకుంటామని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాజేష్, తిమ్మయ్య,పెద్ద హనుమంతు,బాబు,వలి, చెన్నకేశవులు,వీరాంజనేయులు,చాంద్, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా బోయ సరోజ ఎంపిక

**ఉదయం న్యూస్ :దేవనకొండ నవంబర్ 1**



ఆలూరు మార్కెట్ యార్డ్ నూతన పాలక వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే విరుపాక్షి, చైర్మన్ గా బిల్లేకల్ వెంకటేశ్, వైస్ చైర్మన్ గా మల్లెల రంగడు, డైరెక్టర్లుగా బోయ సరోజ, ఈడీగా మాధవి, సభ్య లుగా గొల్ల సురేశ్, సరస్వతి, సుదర్శన్, తదితరులను నియమించింది. యార్డ్ పాలకవర్గంలో అన్ని వర్గాల వారి సేవలను పరిగణలోకి తీసుకొని రూల్ ఆఫ్ రిజర్వేషన్ మేరకు నియమించామని టీడీపీ ఆలూరు ఇన్చార్జ్ జ్యోతి తెలిపారు.

కృతజ్ఞతలు నన్ను గుర్తించి నాకు ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా ఎన్నిక చేయడానికి సహకరించిన టిడిపి ఆలూరు ఇన్చార్జి వైకుంఠం జ్యోతి భర్త వైకుంఠం శివప్రసాద్ కు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ కు జనసేన ఆలూరు ఇంచార్జి వెంకప్ప కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# పిడుగురాళ్ల ఐ.ఎం.ఏ ఆధ్వర్యంలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 01 :**




ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ) పిడుగురాళ్ల బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ల భరత్ కుమార్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల ఐ.ఎం.ఏ హాల్‌లో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎమ్.ఈ) విజయవంతంగా శుక్రవారం రాత్రి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఓమెగా హాస్పిటల్స్, గుంటూరు కు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని, తాజా క్యాన్సర్ చికిత్సలో ఆధునిక వైద్య పద్ధతులపై ప్రసంగించారు.
డా. ఎన్.వి.ఎస్. ప్రవీణ్, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ క్యాన్సర్ రోగులకు ప్రిసిషన్ రేడియోథెరపీ ప్రయోజనాలను వివరించారు. అధ్యక్షులు డా. భరత్ కుమార్ మాట్లాడుతూ, నిరంతర వైద్య విద్య కార్యక్రమాలు వైద్యుల నాలెడ్జ్‌ని కాలానికి అనుగుణంగా అప్‌డేట్ చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, దీనివల్ల రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించగలమని తెలిపారు. ఇటువంటి సి.ఎమ్.ఈ కార్యక్రమాలు మన ప్రాంత ప్రజలకు గుణాత్మక వైద్యం అందించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సి.ఎమ్.ఈ లో అనేకమంది వైద్యులు పాల్గొని ప్రశ్నోత్తర కార్యక్రమంలో చురుకుగా చర్చించారు. అనంతరం పాల్గొన్న ఒమేగా హాస్పిటల్స్ వైద్యులను అభినందించి సన్మానించారు. తదుపరి విందు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినవారిలో అధ్యక్షుడు డా.ధూళిపాళ్ల భరత్ కుమార్, సెక్రటరీ డా. బొర్రా రామ్ ప్రసాద్,
ఉపాధ్యక్షుడు డా.సునీల్ కుమార్,ట్రెజరర్ డా.అలా సాంబశివరావు ప్రత్యేక కృషి అభినందనీయము.

# ఆత్మకూరు పట్టణములో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నందు కోటి సంతకాల సేకరణ

**ఆత్మకూర్ ఉదయం న్యూస్ ప్రతినిధి**



మాజీ శాసనసభ్యులు శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి గారి ఆదేశాల మేరకు నంద్యాల టర్నింగ్ నందు కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపుతో, ప్రజల ఆరోగ్యం%-%విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ శాసనసభ్యులు శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి మోమీన్ మునీర్ భాష,ఆత్మకూరు రైతు సేవ సంఘం అధ్యక్షులు బైరాపురం రహమతుల్లా,ఆర్ బి కే మాజీ చైర్మన్ బైరాపురం మహబూబ్ బాషా,వైఎస్ఆర్ సీపీ నాయకులు టైగర్ బాబు,దుబ్బలింగమూర్తి, సుబ్బరాయుడు,ముసలముడుగు రసూల్, రాజమద్ గారి ఇబ్రహీం, అలీ, ముసలమడుగు జహూర్, బెజ్జం నబీస,శివ,రైతు మాలిక్, ఖాదర్ వలీ వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# జివిఎస్ఎస్,స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్

**రాయచోటి, నవంబర్ 01: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జీఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.) స్పెషల్ కలెక్టర్ (ఎఫ్.ఏ.సి.)గా విధులు నిర్వహించిన ఎస్. నీలమయ్య రిలీవ్ అవ్వడంతో ఆ స్థానాన్ని అన్నమయ్య జిల్లా జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేటాయించడం జరిగింది. ఆ మేరకు అన్నమయ్య జిల్లా జేసీ ఛాంబర్ లో జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.), కడప స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగాలేరు - నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పథకంలో భాగంగా అన్ని రకాల భూసేకరణ, పరిహారం, విస్తరణ సంబంధిత అన్నిరకాల పరిపాలన వ్యవహారాలను సమర్థవంతంగా పెండింగ్ లేకుండా చర్యలు చేపడతామన్నారు. జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ రాజేంద్రన్

# గుండ్లకమ్మ వాగు పూడిక తీసి వరదల నుంచి పలుకాలనీల ప్రజలను కాపాడండి :సిపిఎం

**ఆత్మకూర్ ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూర్ : పట్టణంలో నంద్యాల రోడ్డు నుంచి దుద్యాల రోడ్డు లోని బోనాసి వాగు వరకు ప్రవహించే గుండ్ల కమ్మ వాగులో పూడిక తీసి వరదల నుంచి పలు కాలనీలో ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి రామ్ నాయక్, శాఖ కార్యదర్శి ఏ. సురేంద్ర లు సంబంధిత అధికారులను కోరారు. శని వారం పట్టణంలోని సుదర్శన వర్మ భవన్ నందు శాఖ సమావేశం జి. నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గుండ్లకమ్మ వెంబడి పలు కాలనీలో ప్రజలు అతనేక సంవత్సరాల నుంచి కాపురం ఉంటా ఉన్నారు కానీ గుండ్లకమ్మ వాగులో పూడిక తీయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నడంతో వహిస్తుండడంతో పకృతి వైపరీతం కన్నెర చేసినప్పుడు ఆ వాగు వెంబటి ఉన్న హుస్సేన్ సా నగర్ లక్ష్మీ నగర్ పద్మావతి నగర్ ఏకలవ్య నగర్ ఇంద్రానగర్ గరీబ్ నగర్ తదితర కాలనీలో ప్రజలు వరదలకు పలు ఇబ్బందులు పడుతున్న అధికారులు కంటి తుడుపు చర్యగా చర్యలు చేపడతారు తప్ప శాశ్వత పరిష్కారం చేసే వైపు అడుగులు వేసే అటువంటి పరిస్థితుల్లో లేరు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు గుండ కమ్మ వాగులో పూడిక తీసి తవారి గోడ నిర్మించి పట్టణంలోని పలు కాలనీలో ప్రజలను వరదల నుంచి కాపాడాలని వారు సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా భారీ వర్షాల వల్ల ఇళ్లలోకి నీరు వచ్చిన వారి అందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు తుమ్మలూరు శివకుమార్, ఏ. కిరణ్, సుబ్బయ్య, నబి తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ను సమర్థ వంతంగా ఎదుర్కొన్నసందర్బంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా పురస్కారం అందుకున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

మొంథా తుఫాను విపత్తులో శ్రీశైలం నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికపుడు ఆయా గ్రామాల నాయకులను, అధికారులను అప్రమత్తం చేయడం. అన్ని మండలాల్లో స్వయంగా పర్యటించి, చెరువులను, నీట మునిగిన పంట పొలాలను మరియు ఇళ్లను పరిశీలించి ప్రజల కష్టాలను విని వారికి భరోసానిచ్చి అధికారులకు తగు సూచనలు చేస్తూ.. మొంథా తుఫాను తీవ్రతను సమర్థవంతంగా ఎదుర్కొనడంలో ఎమ్మెల్యేగా తనవంతు విశేష కృషి చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారిని అభినందిస్తూ.. నేడు ఉండవల్లి లోని క్యాంప్ కార్యాలయం నందు ఘనంగా సత్కరించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు.

# బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను బద్వేల్ లోనే కొనసాగించాలి .

**బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను రాజంపేట జిల్లాలో కలిపితే బద్వేల్ ప్రాంత ద్రోహులుగా మిగిలిపోతారు.**

**రెవిన్యూ డివిజన్ ను మార్చితే టిడిపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు.**

**సిపిఐ ఎంఎల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




ఎన్నో ఏండ్ల నుండి పోరాడి సాధించుకున్న బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను రాజంపేట జిల్లాలో కలపకుండా యధావిధిగా కడప జిల్లాలోని కొనసాగించి రెవిన్యూ డివిజన్ ను యధా విధంగా ఉంచాలని , బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను ఏమాత్రం కదిలించిన టిడిపి ప్రభుత్వానికి బద్వేల్ నియోజకవర్గంలో పుట్టగతులు ఉండవని సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ హెచ్చరించారు.
శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ కోర్టులో డివిజనల్ అధికారి చంద్రమోహన్ గారికి ఆ పార్టీ బృందం వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ రెవెన్యూ డివిజన్ గతంలో రాజంపేట రెవెన్యూ డివిజన్ గా ఉండేదని బద్వేల్ ప్రాంత వామపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు దళిత బహుజన ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో గత ప్రభుత్వం జిల్లాల విభజన భాగంగా రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటులో భాగంగా బద్వేల్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం మండలాలైన బద్వేలు, పోరుమామిళ్ల ,బి కోడూరు ,కలసపాడు కాశినాయన, గోపవరం తో పాటు మైదుకూరు నియోజకవర్గం లో %దీ%. మఠం , మైదుకూరు మండలాల ప్రజలు సంతోషించారని వారన్నారు. గతంలో రాజంపేటకు డివిజన్ గా ఉన్నప్పుడు కలసపాడు మండలం ఎగువ రామాపురం నుండి గోపవరం మండలం నుండి సూరో పల్లి నుండి రాజంపేటకు పోవాలంటే 150 కిలోమీటర్లకు పైబడి 500 రూపాయల ఖర్చుతో భూ సమస్యల పరిష్కారం కొరకు పోవాల్సి వచ్చేదన్నారు.
దాంతో ఇక్కడ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అవస్థలు పడేవారున్నారు. రాజంపేటలో పని ముగించుకొని వచ్చేసరికి సిద్దవటం దగ్గర రోడ్డుపైన చెక్పోస్ట్ మూసి వేయడంతో మైదుకూరు తిరుక్కుని బద్వేల్ నియోజకవర్గానికి ఆయా మండలాలకు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.
ప్రజా పోరాటాలు ఒక పక్క గత ప్రభుత్వం కృషితో బద్వేల్ రెవెన్యూ డివిజన్ ఏర్పడి ఇప్పుడిప్పుడే భూ సమస్యలు పరిష్కారం అవుతున్న సందర్భంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ జిల్లాల విభజన కారణంగా రాజంపేట జిల్లాను చేయడం అందులో బద్వేల్ రెవిన్యూ డివిజన్ ని రాజంపేటలో కలపాలనటం ఊహాగానాలపై బద్వేల్ ప్రాంత, రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలకు విముక్తి కల్పించాలని వారన్నారు. ఏమాత్రం బద్వేల్ డివిజన్ ను రాజంపేటలో కలిపితే ఇప్పటికే బద్వేల్ నియోజకవర్గం లో ఐదు పర్యాయాలు టిడిపిని , కూటమి ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలు బుద్ధి చెప్పారని , రెవెన్యూ డివిజన్ ను రాజంపేటలో కలిపితే టిడిపి పార్టీ, కూటమికి పుట్టకథలు ఉండవని వారి హెచ్చరిక చేశారు. తక్షణమే ఆర్డివో గారు స్పందించి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి , ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రెవిన్యూ డివిజన్ ను యధావిధిగా కొనసాగించాలని ఈ ప్రాంత కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని వారు తెలిపారు. స్పందించిన ఆర్డిఓ చంద్రమోహన్ గారు: బద్వేల్ రెవెన్యూ డివిజన్ కడప జిల్లాలోనే కొనసాగి రెవిన్యూ డివిజన్ యధావిధిగా ఉంటే డివిజన్లోని 9 మండలాల భూ సమస్యలను పరిష్కారం అయ్యేదానికి బద్వేల్ రెవిన్యూ డివిజన్ నడిబొడ్డున ఉండడంతో ఇటు బ్రహ్మ సాగర్ అటు సోమశిల వెనుక జలాలు బద్వేల్ ప్రాంతానికి వస్తే ఈ ప్రాంత సమస్యలు పరిష్కారంతోపాటు రైతులు, కార్మికులు పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని వారన్నారు. తక్షణమే కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి ప్రజాభిప్రాయాలను తీసుకుపోయి డివిజన్ ఇక్కడే ఉండే విధంగా కృషి చేస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్య ఏరియా కమిటీ సభ్యులు బాబు, విజయరావ్, చంద్రపాల్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య రంగా పరిరక్షణకై ఉద్యమిధం ఏఐఎస్ఎఫ్

**విద్యారంగ సమస్యలు పరిష్కారానికై జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయండి.**

**ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు చేయాలి**

**ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లలో మౌలిక వసతులు కల్పించాలి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. షాబీర్ భాష**

**ఏఐఎస్ఎఫ్ జూనియర్ కళాశాల నూతన కమిటీ ఎన్నిక**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీ సమావేశం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఖాదర్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్ భాష ముఖ్య ఆహ్వానితులుగా హాజరు కావడం జరిగింది. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాష మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు అక్టోబర్ 22 వ తేది నుంచి నవంబర్ 12 వ తేది వరకు జరుగుతున్న బస్సు జాత ను జయప్రదం చేయాలని విద్యార్థి లోకం పెద్ద ఎత్తున పాల్గొని బస్సు జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదోని లో ఉన్న మెడికల్ కళాశాలను పిపిపి లో భాగంగా ప్రైవేటీకరణ చేయడానికి తక్షణమే నిర్మించుకోవాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్ పీజీ, చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి గత ప్రభుత్వం లో మూసి వేయబడ్డ పాఠశాలలను పున ప్రారంభించాలని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుకున్న దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 3420 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ లో మౌలిక వసతులు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోద్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్ కళాశాల నియోజకవర్గం లో డిగ్రీ, పాలిటెక్నిక్ మరియు ఐటిఐ కళాశాలల ను ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తిస్థాయిలో మౌలికోసతులు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అనంతరం కళాశాల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.
కళాశాల అధ్యక్షులుగా ఇర్ఫాన్ ఉపాధ్యక్షులుగా, బి. సి, లక్ష్మీనర్సింహా, జి. గిడ్డయ్య, యస్, షాహిద్, అంజి, కళాశాల ప్రధాన కార్యదర్శిగా, నాగేష్ సహాయ కార్యదర్శులుగా, హుస్సేన్ పీర్, బి.వీరేంద్ర, ఎం, హనుమంతు, నాగేష్, కోశాధికారిగా, మహబూబ్, వీరితోపాటు 19మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు విజేంద్ర ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి అబ్దుల్ ఖాదర్, సహాయ కార్యదర్శి, హాజీ నాయకులు, దస్తగిరి, మహేంద్రా మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పింఛనులు పంపిణీచేసిన:టీడీపీ నాయకులు

**నందవరం, (ఉదయం న్యూస్)**

మండల పరిధిలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకుఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ డబ్బులు పంపిణీ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసిం వలి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, టిడిపి మండలాగనేజర్ భార్గవ్ యాదవ్, నది కైరవాడి వీరేష్ కనక వీడి డబ్బఈరన్న, వివిధ గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులను లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ దేశంలోనే పింఛన్ల సంక్షేమ పథకానికి ఆద్యులు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ .దశాబ్దాల క్రితమే పేదలకు ఆర్థికంగా ఆదుకున్న ఘనత ఎన్టీఆర్ ది. ఆ తర్వాత పింఛన్లను రూ.200 నుంచి రూ.2000 కు, రూ.3000 నుండి రూ.4000 కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుంది అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గ్రామ అధ్యక్షులు , కార్యకర్తలు బూత్ కన్వీనర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దాం...!!! సిపిఐ(ఎంఎల్) న్యూడేమోక్రసీ పిలుపు..



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో భూమి కొరకు,భూక్తి కొరకు పిడిత,తడిత ప్రజల విముక్తి కొరకు ప్రాణాలర్పించిన విప్లవ అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలపై రాజీలేని పోరాటాలు సాగించాలని సిపిఐ(న్యూడేమోక్రసీ) డివిజన్ కార్యదర్శి ఎస్. రాజు,పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు,పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం లో ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షతన అమరవీరుల వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాట రథసారథి కా”చంద్ర పుల్లారెడ్డి, కా”వినోదన్న, కా” రావన్న, కా” రామారావు, కా”రామన్న గౌడ్,కా” ఉరుకుందప్ప, కా” గోకారి ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విప్లవోద్యమం లో ప్రాణాలు అర్పించిన అమరవీరుల వర్ధంతి సభలను ఈ నేల 1 నుండి 9 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కేంద్రంలో మూడుసార్లు ప్రధానిగా నరేంద్ర మోడీ ఎన్నికైన కూడా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇచ్చింది మాత్రం లేదని వారు . కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రాష్ట్రంలో అన్నిటిని ప్రైవేట్ పరం చేయడం చూస్తుంటే ప్రైవేటీకరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు వాటా ఉందని ఆరోపించారు. మొన్న జరిగిన ప్రధాని పర్యటనాలో కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులపైన ఉసేత్తకుండా పర్యటించడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా తక్షణమే పెండింగ్ లో ఉన్న ఆర్డిఎస్ కుడి కాలువ, గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వెంటనే పనులు పూర్తి చేయాలని వారు డిమాండు చేశారు. అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐకేఎంఎస్ నాయకులు ఏసేపు, నాయకులు బజారి, ఆగస్టిన్, జయరాజు, ఇజ్వేల్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మిట్టపల్లి గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు
ఇప్పటివరకు 3 లారీలలో 1106 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని శ్రీ బాలాజీ ఇండస్ట్రీ గాడిచర్ల పల్లి కి పంపించమని మిల్లర్ ట్యాగింగ్ చేసుకుని జెనరేట్ చేస్తే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని సెంటర్ సిబ్బంది. కలెక్టర్ కు తెలపగా వెంటనే మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిసిఎస్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. రైతులు తేమశాతం వచ్చేవరకు కేంద్రంలో ఆరబోసే వాళ్ళు సాయంత్రం కుప్పలు చేసుకుని టార్పాలిన్ కవర్లు కప్పితే అకాల వర్షాలు వచ్చిన ధాన్యం తడవకుండా ఉంటుందని తేమశాతం వచ్చేవరకు పోలాల వద్ద ఆరబోయడం మంచిదనీ రైతులకు సూచించారు. 12 మంది రైతుల ధాన్యం తేమ వచ్చిందని వరి క్లీనింగ్ చేసాక ఎక్కువ మంది లేబర్ నీ పెట్టుకొని గన్నీలలో నింపి ఈ రోజు రాత్రి వరకు లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సెంటర్ సిబ్బందికి ఆదేశించారు. తేమ శాతం చెక్ చేశారు. ఆరబోస్తే తేమశాతం వస్తుందని వెంటనే క్లీనింగ్ చెయ్యాలని రైతుకి సూచించారు. సెంటర్ లో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అనంతరం నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామంలోనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి,ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తేమశాతం రాగానే వెంటనే క్లీనింగ్ చేయించి గన్నీలలో నింపి లోడ్ అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని సెంటర్ సిబ్బందినీ ఆదేశించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర నిరవధిక దీక్ష కు దిగుతాం..సీపీఐ

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



నంద్యాల జిల్లా లో 80 శాతం మంది రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారని ఎకరాకు 50వేలు పెట్టుబడి పెడితే పంట చేతికొచ్చిందని తీరా అమ్ముకునేందుకు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందని ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా మద్దతు ధర అమలు చేయకుండా ఉండటం తో దళారుల చేతిలో మోసపోతూ క్వింటా 2500 కి అమ్మాల్సిన రేట్ నుండి 1500 రుపాయలకు బారి వర్షాలతో తడిచి ఏమి తోచక నష్టం తో ఆత్మహత్యలే శరణ్యమంటూ రైతులు లబో దిబో మంటున్నారని జిల్లా కలెక్టర్ స్పందించి ప్రతి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షకు సిద్ధపడతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు తాలూకా కార్యదర్శి ప్రతాప్ లు హెచ్చరించారు. శనివారం ఆత్మకూరు మండలంలోని బాపనంతపురం గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని రైతు సంఘం నాయకులు రాజేష్ లతో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ముందస్తు చర్యగా సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తూ అధికారులకు వినతిపత్రాలు అందిస్తున్న స్పందించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని దీనివల్ల తీవ్ర వర్షాభా పరిషత్తుల వల్ల మొక్కజొన్న పంట పూర్తిగా తడిసిపోయి ముద్దయి పంట చేతికి రాక మద్దతు ధర కాకుండా చేతిలో పడి రైతులు మొక్కజొన్న పంటను అమ్ముకుంటున్నారని ఇది చాలా బాధాకరమైన విషయం అని, ఒకపక్క నగలి విత్తనాలు మరోపక్క పెరిగిన ఎరువులు పెట్టుబడి దీనివల్ల బయటపడ్డ రైతుకు అన్యాయం జరుగుతుందన్నారు.. వేల హెక్టార్లో నియోజకవర్గంలో మొక్కజొన్న పంట సాగు చేశారని వారి పట్ల అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మొక్కజొన్న కొనుగోలు
కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,కనీస ద్వారా కింటాకి ?3,000 అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా మేల్కొనకుండా నిర్లక్ష్యం చేస్తే రైతులతో కలిసి ఆర్డీఓ కార్యాలయాల ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడతామని అంత లోపు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాయక్, రాజు, తదితరులు పాల్గొన్నారు..

## ఫ్లెక్సీ మరియు ప్రింటింగ్ యజమానులకు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించిన

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ కు నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలో మెయిన్ చౌరస్తాల వద్ద మెయిన్ రోడ్డుకు వచ్చి వచ్చి పోయే వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా పెద్దపెద్ద ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు. ఫ్లెక్సీలు పెద్దగా పెట్టడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు సైడ్ పొంటి వచ్చే వాహనాలు ఏర్పడక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు.
10 ఫీట్స్ పై ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు, ఫ్లెక్సీలు ప్రభుత్వ స్థలాలలో పెట్టవద్దన్నారు, ఏదైనా ప్రోగ్రాం ఉన్నప్పుడు ఫ్లెక్సీలు పెడితే ప్రోగ్రాం పూర్తికాగానే ఫ్లెక్సీలు తీసివేయాలని సూచించారు.
ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని లేదంట సిద్దిపేట పట్టణంలో ఉన్న హెూర్డింగ్స్ కు ఫ్లెక్సీలు పెట్టుకోవాలని సూచించారు.
ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. మరియు షాపుల వద్ద కూడా వాహనాలను క్రమ పద్ధతిలో పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని వ్యాపారస్తులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సిద్దిపేట పట్టణంలో ఉన్న వివిధ ఫ్లెక్సీ షాపుల యజమానులు, వర్కర్స్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2 రోజుల క్రితం భవనాసి వాగులో గల్లంతైన జల్లే.నాగేశ్వరరావు మృతదేహం లభ్యం:-కె.సురేష్ బాబు, ఎస్సై పాములపాడు


**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు మండలంలోని, 28వ తేదీ సాయంత్రం చెలిమిల్ల గ్రామం దగ్గర భవనాసి వాగులో గల్లంతైన నాగంపల్లె గ్రామానికి జల్లె నాగేశ్వరరావు మృతదేహం ఈరోజు లభ్యమైనట్టు ఎస్సై- కే.సురేష్ బాబు తెలిపారు.మోంథా తుఫాను వల్ల కురిసిన భారీ వర్షానికి చెలిమిల్ల గ్రామం దగ్గర భవనాసి వాగు ఉధృతికి కొత్తపల్లి మండలంలోని, నాగంపల్లె గ్రామానికి చెందిన జల్లె.నాగేశ్వరరావు బుధవారం ప్రమాదవశాత్తు బైక్ పై వస్తూ గల్లంతు కావడం జరిగింది. ఈ సమాచారం అందిన వెంటనే నంద్యాల జిల్లా ఎస్పీ-సునీల్ షెరాన్ కర్నూలు నుంచి (ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్) రెస్క్యూ టీంను రప్పించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామాంజీ నాయిక్ సూచనలతో ఆత్మకూరు రూరల్ సిఐ - ఏం.సురేష్ కుమార్ రెడ్డి మరియు ఎస్సై- కే.సురేష్ బాబు వారి సిబ్బంది, పాములపాడు తహసీల్దార్ సుభద్రమ్మ వారి సిబ్బంది ఆధ్వర్యంలో ప్రమాదం జరిగిన స్థలం నుండి సుమారు 5 కిలోమీటర్ల వరకు ముమ్మర గాలింపు చేపట్టడం జరిగినది. రెండు రోజులు ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది మరియు నాగంపల్లి, పాములపాడు జాలర్లు తెప్పల ద్వారా రాత్రింబవళ్లు జల్లే నాగేశ్వరరావు మృతదేహం కొరకు గాలింపు చర్యలు చేపట్టారు. నిన్న నీటిలో అతని టూ వీలర్ బైక్, అడ్డ పంచె లభించగా, ఈరోజు శుక్రవారం లింగాల గ్రామం దగ్గర కల్లు ఈదుల వాగులో గడ్డి పొదల మధ్యలో మృతదేహం లభ్యం కావడం జరిగింది.
అనంతరం ఎస్సై- కే.సురేష్ బాబు కేసు నమోదు చేసుకొని, జల్లె నాగేశ్వరరావు మృతదేహానికి పోస్టుమార్టం చేయించి, కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు - షేక్షావలి, రామేశ్వరయ్య, ఎం.వి.రమణ, కానిస్టేబుల్ లు - ఎం.టావేశ్వరుడు, ఎం.కృష్ణారెడ్డి, తదితర సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం

# ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై సుప్రీంకోర్టును మరో 8 వారలు గడువు కోరిన: స్పీకర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సుప్రీంకోర్టు విధించిన 3 నెలల గడువులో కేవలం నలుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలను మాత్రమే విచారించిన స్పీకర్.మరో ఆరుగురు ఎమ్మెల్యేలను విచారించడానికి 8 వారలు గడువు కోరిన స్పీకర్.సుప్రీంకోర్టులో ఇంకా అడ్మిట్ అవ్వని స్పీకర్ పిటిషన్.మరోవైపు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కి,3 నెలల సమయం వృథా చేశారని ఆరోపించిన బీఆర్ఎస్ పార్టీ.
దానం నాగేందర్,కడియం శ్రీహరిలను విచారించకుండా కావాలని సాకులు చెప్తున్నారని..అదనపు గడువు ఇవ్వకుండా,ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ వేసిన బీఆర్ఎస్ పార్టీ.

# ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లను పంపిణీ చేసిన వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ.

**ఆత్మకూర్ ఉదయం న్యూస్ ప్రతినిధి**

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ సుంకులమ్మ కొట్టాల గ్రామానికి చెందిన మొగిలి.పెద్దక్క, భర్త సుబ్బయ్య కు మరియు వేంపెంట గ్రామంలో మంజూరైన కొత్త పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల వలన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఇంకా మిగతా వారికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ఈ పెన్షన్ డబ్బులు వారి జీవనానికి, వైద్య ఖర్చులకు, మొత్తానికి వారిని కుటుంబ సభ్యులు, సంరక్షకులు ఆదరించడానికి కూడా చాలా ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్-వై.దానమయ్య, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..బకాయిలు విడుదల

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు.
హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను రిలీజ్ చేశారు.
రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

## భరోసా పెన్షన్ పంపిణీ

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



NTR భరోసా పెన్షన్ జిల్లా ఎస్సి ఎస్టి విజిలెన్స్ మాటిరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు, TNTUC మండల కన్వీనర్ నాగరాజుపాములపాడు మండలం మిట్ట కందల గ్రామంలోఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్న జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు TNTU C.మండల కన్వీనర్ నాగరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు లింగాల సురేష్ లింగాల అబ్రహం వీఆర్వో ముర్తుజావలి తలారి శంకర్

# పిడుగురాళ్ల లో పిల్లి చెన్నారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 01:**

గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణం సంజీవ్ రెడ్డి నగర్ -2, 4వ సచివాలయం పరిధిలోని 6వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మేకల ఆంజనేయులు, 6వ వార్డు ఇంచార్జి బిజ్జిలి వెంకట్రావు, 6వ వార్డు ప్రధాన కార్యదర్శి పమిడి శ్రీనివాసరావు, 303 బూత్ కొ-కన్వీనర్ బొండిగం ప్రసాద్, 6వ వార్డు తెలుగు రైతు అధ్యక్షులు తెల్లబాటి గోపాలకృష్ణ, 6వ వార్డు ఐ-టీడీపి అధ్యక్షులు పమిడి తరుణ్, 6వ వార్డు యూత్ అధ్యక్షులు భాణావత్ విజయ్ నాయక్, 302
బూత్ కో-కన్వీనర్ సపవత్ రాము నాయక్, 6వ వార్డు మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె .జానీ, సచివాలయం సిబ్బంది, మహిళ కానిస్టేబుల్, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 5వేలు ఆర్థిక సాయం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మరణించిన మాడుగుల.యేసన్న కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున 5వేలు ఆర్థిక సాయం అందించిన గ్రామ నాయకులు.
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త మాడుగుల యేసన్న మృతి చెందిన విషయం తెలుసుకొని తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున ఆయన కుటుంబానికి 5000/-రూపాయల ప్రకారం ఆర్థిక సాయం అందించారు. ఈ విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్.టేకూరి.నాగేశ్వరావు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్, సుబ్బారావు, రత్నాకర్, ప్రసన్న, జీవన్న, కిరణ్, ఆంథోనీ, రవి కుమార్, పటకారి సామెలు, శ్రీను, చిట్టి బాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నవంబర్ 1-1956 న ఆంధ్ర ప్రదేశ్: హైదరాబాద్ రాజధానిగా,రాష్ట్రముగా అవతరించింది!!

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**
**ఏపీ, హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణాతో పాటు ఈ రాష్ట్రంలో తెలుగు ప్రధాన భాష. ఈ రాష్ట్రానికి వాయవ్య దిశలో తెలంగాణ, ఉత్తరాన ఛత్తీస్‌గఢ్, ఒడిషా రాష్ట్రాలు, తూర్పున బంగాళాఖాతం, దక్షిణాన తమిళనాడు రాష్ట్రం, పడమరన కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి.ఈ రాష్ట్రంలోని ముఖ్యమైన నదులు గోదావరి, కృష్ణ, తుంగభద్ర మరియు పెన్నా. భారత ప్రామాణిక రేఖాంశమైన 82ళీ30' తూర్పు రేఖాంశం రాష్ట్రంలోని కాకినాడ మీదుగా పోతుంది.1953 అక్టోబరు 1న మద్రాస్ రాష్ట్రంలోని తెలుగు భాషీయులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను, రాయలసీమ దత్త జిల్లాలను కలిపి ఆంధ్రరాష్ట్రం ఆవిర్భవించింది. అలా 1956, నవంబర్ 1న అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతాన్ని మరియు మద్రాస్ నుండి వేరుపడ్డ ఆంధ్ర రాష్ట్రాన్ని కలిపి హైదరాబాద్ రాజధానిగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది.దాదాపు 58 సంవత్సరాల తరువాత 2014 జూన్ 2వ తేదీన పునర్విభజింపబడింది . హైదరాబాదు, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణాల ఉమ్మడి రాష్ట్ర రాజధానిగా పది సంవత్సరాల వరకు కొనసాగింది.అమరావతిలో కొత్త రాజధానికి 2015 అక్టోబరు 23వ తేదీన శంకుస్థాపన జరిగింది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం




# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ల ద్వారా రుచికరమైన భోజనాన్ని అందించండి

అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలికలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరికర్నూలు, అక్టోబర్, 31: ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ల ద్వారా రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు.శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనం చేస్తున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, సర్వింగ్ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. గత వారం భోజనం కొంచెం కారంగా ఉండాలని ప్రజలు సూచించడంతో, ఆ మేరకు భోజనం అందించేందుకు చర్యలు తీసుకున్నామని, ఇప్పుడు రుచిలో మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. ప్రజలు సానుకూలంగా స్పందించి, భోజనం రుచికరంగా ఉంది, నాణ్యత బాగుంది అని తెలిపారు. భోజనం తక్కువ కాకుండా ప్రతి ఒక్కరికీ సరిపడే విధంగా అందించాలని కలెక్టర్ సూచించారు. రోజుకు ఎన్ని టోకెన్లు ఇస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. మధ్యాహ్నం సుమారు 650 టోకెన్లు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి టోకెన్ల సంఖ్యను పెంచే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, భోజన ప్రాంగణం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

# ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చూడాలి

**ప్రజల సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి**

**కర్నూలు, నవంబర్ 01**





: ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా శని వారం మూడవ రోజు రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం, కమర్షియల్ ట్యాక్స్, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు..వివిధ శాఖల జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తమ శాఖ కార్యక్రమాలను గురించి వివరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందించాల్సిన సేవలన్నీ సక్రమంగా అందించాలన్నారు.. అలాగే ప్రజల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు..ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలన్నారు..ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను ఓపిగ్గా వినాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని, అలాగే ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రజాభిప్రాయ సేకరణ కూడా సానుకూలంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, డిఎంహెచ్వో డా. భాస్కర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి విజయ, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ,డిఇఓ శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# పత్తి రైతులు నష్టపోకుండా మద్దతు ధర కల్పించండి



జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నవంబర్ 01:- పత్తి రైతులు నష్టపోకుండా మద్దతు ధర కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిన్నింగ్ మిల్లు ప్రతినిధులు, సీసీఐ అధికారులను కోరారు.పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తిని బాగా ఆరబెట్టి తీసుకొని వెళ్తే మంచి ధర వస్తుందని రైతులలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. పత్తిని కొనుగోలు చేసిన తర్వాత వారం రోజులు పడుతోందని, అలా కాకుండా రైతుల ఖాతాలో అమౌంట్ ను వెంటనే జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులను ఆదేశించారు.. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా తమ వివరాలను సీఎం యాప్ లో నమోదు చేసుకోవాలని, ఆ తర్వాత "కపాస్ కిసాన్" యాప్లో విఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ పత్తిని కొనుగోలు చేసిన తర్వాత రైతుల ఖాతాలో అమౌంట్ ను జమ చేయడంలో అలసత్వం చేయకుండా వెంటనే చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ మొన్నటి నుండి 188 గ్రామాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియ మొదలైందన్నారు.. ప్రస్తుతం 139 రైతుల నుండి 3 వేల 12 క్వింటాల్ పత్తిని ప్రొక్యూర్ చేశారన్నారు... సమావేశంలో మార్కెటింగ్ శాఖ ఏడీఎం నారాయణమూర్తి, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు ..

# ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

**ఎసిబి అధికారులమంటూ వచ్చే ఫేక్ ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, నవంబర్ 01:-**



ప్రభుత్వ అధికారులు తమ విధులను పారదర్శకంగా నిర్వహించి అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 2025 విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, ఎసిబి అధికారులు కృష్ణయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి అవినీతి చోటు చేసుకోకుండా ఉండే దిశగా ప్రతి ఒక్క అధికారి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 122 శాఖల్లో అవినీతి నిరోధక శాఖ (%ూజదీ%) కూడా ఒక ముఖ్యమైన విభాగమన్నారు. ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవలు పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఎవరైనా తప్పు దారిలో వెళ్తే వారిని సరైన మార్గంలో నడిపించడంలో ఎసిబి కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఏ శాఖలోనైనా ఒకరిద్దరు ఉద్యోగులు అవినీతికి పాల్పడితే, దాని చెడు ప్రభావం మొత్తం శాఖకు మోపడం వల్ల ప్రజల్లో ఆ శాఖపై ప్రతికూల అభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్టర్ ప్రదర్శించి, ప్రజలకు అందించే ప్రతి సేవకు అవసరమైన సమయం, విధానం స్పష్టంగా చూపించాలన్నారు. అలాగే, ప్రతి ఉద్యోగి తమ వార్షిక రహస్య నివేదికలు మరియు ఆదాయ వివరాలను సమయానికి సమర్పించడం అలవాటు చేసుకోవాలని సూచించారు.అలాగే, "ఎసిబి అధికారులమంటూ ఫేక్ ఫోన్ కాల్స్ చేసి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ నగదు చెల్లించకూడదని, ఆన్లైన్ ద్వారా కూడా చెల్లింపులు చేయరాదు" అని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేవుడిచ్చిన మంచి అవకాశం.. సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచి చేయాలి

**పరిపాలనలో మానవీయ కోణాన్ని స్పృశిస్తూ ప్రజలకు సేవలందించాలి**

**అఖిల భారత సర్వీసుల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి**



కర్నూలు, నవంబర్ 01: అఖిల భారత సర్వీసుల అధికారులుగా దేవుడిచ్చిన మంచి అవకాశం.. సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మర్రి చెన్నారెడ్డి మానవ వరుల అభివృద్ధి సంస్థ లో శిక్షణ పొందుతున్న 15 మంది %IPS,IFS,ICAS, ISS% (అఖిల భారత సర్వీసుల అధికారులు) జిల్లాలో కల్లూరు మండలం పెద్దటేకూరు, ఓర్వకల్లు మండలం హుసేనాపురం, కర్నూలు రూరల్ మండలం గార్గేయ పురం, కర్నూల్ మున్సిపాలిటీ లలో కార్యకలాపాలను పరిశీలించేందుకు జిల్లాకు వచ్చారు. ఈ నెల 01 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శనివారం వీరు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రాముఖ్యత, పర్యాటక ప్రాంతాలు, ఇతర వివరాల ను గురించి అఖిల భారత సర్వీసుల అధికారులకు వివరించారు.. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో మానవీయ కోణాన్ని స్పృశిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. సానుకూల దృక్పథంతో పని చేస్తూ, మనం పని చేస్తున్న ప్రాంతాల అభివృద్ధికి, ఆ ప్రాంత ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, 15 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడబట్టే వెంకటాచలం సర్పంచ్ పై చర్యలు



అధికారుల విచారణలో అన్నీ తేలిన తర్వాతే పదవి నుంచి తొలగింపుకూటమి పాలనలో కక్షసాధింపులకు తావే లేదుకాకాణి ఉడత బెదిరింపులకు భయపడే వారెవరూ లేరని గుర్తుంచుకోవాలివెంకటాచలంలో మీడియాతో టీడీపీ నేత సంది రమేష్అధికారం ఉందని సర్పంచ్ రాజేశ్వరిని పదవి నుంచి తప్పించారని కాకాణి చెప్పడం సిగ్గుచేటు కక్షసాధింపులకు అవకాశం ఉంటే 16 నెలలు వైసీపీ సర్పంచ్ లు పదవిలో కొనసాగే పరిస్థితి ఉందా మా నాయకుడు సోమిరెడ్డి ఎప్పుడూ ఆ పనులు చేయలేదు..చేయబోరు..అవినీతి, అక్రమాలకు పాల్పడబట్టే వెంకటాచలం సర్పంచ్ ను పదవి నుంచి తొలగించారు ఆమెపై వచ్చిన ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి అన్నీ నిజమని తేల్చారు కూటమి ప్రభుత్వం ఉందనో, కలెక్టర్ కు అధికారం ఉందనే ఆమెపై చర్యలు తీసుకోలేదుసర్పంచ్ అక్రమాలకు పాల్పడలేదని కాకాణి గోవర్ధన్ రెడ్డి భావిస్తే కోర్టులో సవాల్ చేసుకోవచ్చు తప్పులు చేయలేదని అక్కడ నిరూపించుకునే అవకాశం ఉందిమేం అడిగిన ప్రశ్నలకు డీపీఓ గుటగుట నీళ్లు తాగాడని కాకాణి బడాయిలకు పోతున్నాడు డీపీఓ గుటగుట నీళ్లు తాగారో, ఆయన వెల్లడించిన విషయాలకు వైసీపీ నాయకులు గుటగుట నీళ్లు తాగారో అక్కడున్న వారికి తెలుసు గట్టిగా అరుస్తూ మాట్లాడితే అబద్ధాలు నిజమైపోతాయని కాకాణి అనుకుంటాడు...కానీ ఆయనకు నాలుకపైనే అబద్ధాలు ఉంటాయని అందరికీ తెలుసు సర్పంచ్ భర్త మందల వెంకటశేషయ్యను వెండార్ గా చూపించి ఆయన ఖాతాలో రూ.81 లక్షలు జమ చేసింది జగమెరిగిన సత్యం పంచాయతీలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, నిజాయతీగా పాలించామని చెప్పే దమ్ముందా 2014లో ఓ ఫైనాన్స్ కంపెనీలో రూ.7 లక్షలకు ఇంటిని కుదువపెట్టిన కాకాణి అనుచరుడు శేషయ్య ఆస్తులు 2024కి ఏ స్థాయికి చేరాయి ఏం చేసి ఆయన కోట్లాది రూపాయలు పోగేశాడు..ఉద్యోగం చేశాడా...వ్యాపారం చేశాడాఅవినీతి, అక్రమాలకు పాల్పడే అక్రమ ఆస్తులు పోగేసుకున్నాడనేది అందరికీ తెలుసు అబద్ధాలతో అవాకులు, చెవాకులు పేలవద్దని కాకాణికి హితవు పలుకుతున్నాం వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే అనుచరులను ఆపలేము, చించేస్తాం, పొడిచేస్తాం, నరికేస్తాం అంటూ బెదిరింపులకు దిగుతున్నాడు రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా వెలగబెట్టిన ఆయన ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నాడుగత ప్రభుత్వ హయాంలో ఆయనేమైనా గాంధేయవాదిగా వ్యవహరించాడాఐదేళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేసిన అక్రమాలు, అరాచకాలకు లెక్కే లేదు నాపైనే అక్రమ కేసులు బనాయించి రౌడీషీటు ఓపెన్ చేయించాడు సర్వేపల్లి నియోజకవర్గంలో ఎంతో మంది అమాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపాడు కాకాణి అరాచకాలకు ఎక్కువగా బలైంది బీసీ నాయకులే చేయాల్సిన అక్రమాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే కాకాణి చేసేశాడు..ఇక ఆయనకు మిగిలివుండేది మమ్మల్ని చంపడమే మేం అయితే కాకాణి ఉడత బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు..పదేపదే బెదిరింపులకు దిగుతున్న కాకాణి ఇక గెలిచేది లేదు..సచ్చేది లేదని గుర్తు పెట్టుకోవాలి

# తుఫాన్ బాధితులను గాలికి వదిలేస్తే ఎలా?

చెరువులు, నాలుల కబ్జాకు గురవుతున్నాయని స్వయంగా ప్రకటిస్తున్న పాలకులు అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాకోరులను ప్రభుత్వాలే రక్షిస్తూ గడుసు మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు తలచుకుంటే కబ్జారాయుళ్లను తొలగించడం నిముషంలో పని. హైడ్రా చేస్తున్న పనిని అంతటా చేయించే బాధ్యత ఉందా లేదా అన్నది సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో వరదనష్టం సందర్భంగా కబ్జాలపై వ్యాఖ్యలు చేసిన సిఎం, అందుకు తగ్గట్లుగా ప్రణ్యాళిక సిద్దం చేసి చిత్తశుద్దిని చాటాలి. ఉత్పాతాలు జరిగినపుడు తూతూ మంత్రంగా సాయం ప్రకటించడం, అందరినీ ఆదుకున్నామని చెప్పడంతో సరిపెట్టేస్తున్నారు. ఇల్లు మునిగిని వారికి 15 వేలు పరిహారంగా తెలంగాణ సిఎం ప్రకటించారు. ఈ డబ్బుతో ఏం వస్తుందో అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి చెబితే బాగుండేది. దెబ్బతిన్న ఇళ్లను, రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ ప్రకటించడం లేదు. ఆక్రమణలను తొలగించాలన్న దానికి కూడా ప్రణాళిక లేదు. అలాగే ఎపిలో తుపాన్‌లో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు సర్టిఫికెట్లు ఇచ్చారు. అధికారులు పనిచేయడం వారి విధి. జీతాలు తీసుకుంటున్నారు. అయినా వెన్నుతట్టి ప్రోత్సహించాల్సిందే. ఇదే సమయంలో గ్రామాల వారీగా నష్టపోయిన వారి లెక్కలు తీసుకుని ఆదుకుంటే బాగుం టుంది. ఎందుకంటే తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు సామాన్యుల జీవితాలు చిగురుటాకులా వణికిపోతు న్నాయి. వీరిని ఆదుకోవాలి. ఆదుకునే వరకు మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలి. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్నప్పుడు బాధితులను అన్ని విధాల ఆదుకోవడమే అత్యంత ముఖ్యం. తుఫాన్ గండం గడిచింది కనుక గ్రామాల వారీగా తెలుగు రాష్ట్రాల్లో బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలి. పంటలను ఎంతమేరకు నష్టపోయారో లెక్కలు వేయాలి. ఎకరా పంటకు ఎంతపెట్టుబడి పెట్టారో గుర్తించాలి. అన్నదాతల విషయంలో అలసత్వం తగదు. తాజా మొంథా తుపాన్ కారణంగా వ్యవసాయం ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కోస్తాతో పాటు తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ చూసినా నీట మునిగిన పైర్లు కనపడుతున్నాయి. గింజ పాలుపోసుకునే దశలో చోటుచేసుకున్న ఈ విపత్తుతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ఏ గ్రామానికి వెళ్లినా నిండా మునిగిపోయిన తమను ఆదుకోవాలంటూ కన్నీటితో విజ్ఞప్తులు చేస్తున్న అన్నదాతలే కనిపిస్తున్నారు. కొబ్బరి, అరటి తోటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కూడా రాష్ట్రంలో అమలులో లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం తన వాటా కట్టకపోవడంతో ఈ పథకం ఆగిపోయింది. అలాగే మత్స్యకారులు తుపాన్ వల్ల దాదాపు వారం రోజులుగా వేట ఆగిపోయింది. ఉవ్వెత్తున ఎగిసిన అలల కారణంగా తీరంలో కట్టిఉంచిన బోట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు ఉధృతికి కొట్టుకుపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రొయ్యల రైతులు కూడా భారీగా నష్టపోయారు. సహాయ శిబిరాల్లో చేతిలో పెట్టే కొద్దిపాటి మొత్తం బాధితుల కన్నీరు తుడవడానికి ఏమాత్రం చాలదు. బాధితులకు సత్వర సాయం అందించాలి. ఈ మేరకు అవసరమైన ఎన్యూమరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. కేంద్రం నుండి ప్రకృతి విపత్తు సాయం ఇతోధికంగా అందేట్లు చూడాలి. ప్రధాని, ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడితే చాలదు. నిధులు మంజూరు చేసి ఆదుకోవడంలో కేంద్రం ఉదారంగా ముందుకు రావాలి. పంటనష్టపోయిన రైతులను పెద్ద మనసుతో ఆదుకోవాలి. గతంలో పెనుతుపానులు, వరదలు వచ్చినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాయం కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సారి కూడా వట్టిమాటలతో సరిపెట్టకుండా పూర్తిసాయాన్ని తక్షణమే విడుదల చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ముందుగానే అంచనా వేసినట్లుగానే మొంథా అల్లకల్లోలం సృష్టించింది. ప్రత్యేకించి కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ తీవ్ర ప్రభావం చూపినప్పటికీ, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వం రూపొందించాల్సి ఉంది. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం ఒక సానుకూల పరిణామం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది తుపాన్ బాధితులుగా మారినట్లు, 76 వేల మందికి పైగా పునరావాస శిబిరాలకు తరలించినట్టు, తుపాన్ కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. పెనుగాలుల హెచ్చరికల నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మంత్రుల వరకు మారథాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశర చేశారు. రెవిన్యూ, విద్యుత్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్‌వాడీ, పారామెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎంఎల్‌ఏలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు కూడా బాధిత ప్రజల వద్దకు వెళ్లడం, వారి కష్ట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం మంచిదే.

# తెలంగాణ రైతులపై మొంథా దెబ్బ





## కొట్టుకు పోయిన కల్లాల్లో ఆరబోసిన ధాన్యం

## కోయని వరి చేలన్నీ నీట మునిగన దృశ్యం

## గోడదెబ్బ..చెంపదెబ్బలా రైతుల పరిస్థితి

వరంగల్/కరీంనగర్: మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయింది. అలాగే పలుచోట్ల పంటలు నీట మునిగాయి. గోడదెబ్బ చెంపదెబ్బలా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రభుత్వానికి అందిన వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఐదు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.పంజా విసిరిన మొంథా తుఫాన్ దాటికి తల్లడిల్లుతున్న అన్నదాతలను, నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకో వాలని మండల ప్రజలు అర్థిస్తున్నారు. మూడు, నాలుగు నెలలు కష్టపడి పెంచి పెద్ద చేసిన పొలాలు చేతికందే దశలో ఒక్క వర్షం అతలాకుతలం చేసింది. రెండు మూడు రోజుల్లో వరి కోయడానికి సిద్ధంగా ఉన్న రైతులను తుఫాను నిండా ముంచింది. కురిసిన భారీ వర్షంతో పొలాలు కింద పడిపోయి మడికట్లలో నీళ్లు నిలిచిపోయి గొలుసు మొత్తం వాలిపోయింది. ఎక్కడో చోట తప్ప దాదాపు అన్ని పొలాలు నేలవాలాయి. వరి కోయని రైతుల పరిస్థితి ఒకలా ఉంటే కోసిన రైతుల కన్నీటి వ్యధ మరో తీరు ఉన్నది. అమ్ముకునేందుకు కళ్ళాల్లో పోసి ఆరబోసిన తరుణంలో వర్షం రావడంతో తడిసి ముద్దయిపోయాయి. వర్షం వస్తుందన్న సమాచారంతో రాశులుగా పోసినప్పటికీ భారీ వర్షానికి తడిసి పోయాయి. మరోవైపు కల్లాల నుంచి నీళ్లు బయటకు పోలేని పరిస్థితుల్లో పూర్తిగా నీటిమట్ట మయ్యాయి. భారీ వర్షాలకు కుంటలు, వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. కల్వర్టులు ఉప్పొంగడంతో ఎక్కడి వారు అక్కడే నిలిచి పోయారు. అత్యధికంగా వరంగల్ జిల్లాలో పంట

నష్టం చోటు చేసుకోగా, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లోనూ రైతులు భారీగా నష్టపోయారు. తుఫాను కారణంగా ప్రధానంగా వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2.80 లక్షల ఎకరాల్లో వరి పంట, 1.50 లక్షల ఎకరాల్లో పత్తి, 4 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 3 వేల ఎకరాల్లో మిరప, వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారంపై సమగ్ర నివేదిక సిద్ధం చేసేందుకు సూచనలు జారీ చేసినట్లు సమాచారం.

మరోవైపు.. మొంథా తుఫాను ఎఫెక్ట్ తో ఆర్ అండ్‌బీ రోడ్లు 334 లోకేషన్స్‌లో 230 కి.మీ దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని వెల్లడించారు. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు,కాజ్‌వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు రూ. 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు స్పష్టం చేశారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయా రన్నారు. వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. మొంథా తూఫాన్ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పై పంజా విసిరింది. రాష్ట్రం లోనే అత్యధికంగా బుధవారం 41.2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో భీమదేవరపల్లి మండలంలోని చెరువులు, వాగులు, వంకలు పొంగి పొర్లాయి. దాదాపు గ్రామాల్లోని అన్ని చెరువులు, కుంటలు నిండుకు న్నాయి. దశాబ్దాల క్రితం వరకు కూడా ముత్తారం చెరువు నిండ లేదని, ఇప్పుడే చెరువు నిండి మత్తడి పోస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.కొత్తపల్లిలో చెరువు తెగడంతో పోలీసులు, అధికారులు సహాయ సహకారాలు అందించారు. కాగా కొత్తకొండ చెరువు పెద్ద ఎత్తున మత్తడి పోయడంతో, చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. చేతికొచ్చిన మరి పంట నీట మునిగిందని, కోసిన వరి ధాన్యం తడిసి ముద్దయిందని చాలా చోట్ల రైతులు కన్నీరు పెట్టుకున్నారు. మండలంలో సుమారు 6030 ఎకరాలు వరి పంట దెబ్బతిందని, 3290 మంది రైతులు రోడ్డున పడ్డారని వ్యవసాయ అధికారుల అంచనా. కొత్తకొండ గట్లనర్సింగాపూర్, కొత్తకొండ మల్లారం గ్రామాల్లో ప్రధాన రహదారులు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. యాభై ఏండ్ల తరువాత ఇంత స్థాయిలో వర్షం పడిందని స్థానికులు చెబుతున్నారు. బొల్లోనిపల్లి గ్రామం జలదిగ్బంధంలో ఉంది. దాదాపు 25 కుటుంబాల్లో ఇళ్లలోకి నీరు పెద్ద ఎత్తున చేరుకోవడంతో ప్రమాదం ఏర్పడింది. దీంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించారు. తుఫాన్ దాటికి మండలంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్స్, 26 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొప్పూరులో ఒక ఆవు, రెండు దూడలు, మల్లారం గ్రామంలో రెండు ఆవులు మృతి చెందాయి. మండలంలోని 94 చెరువులు, కుంటలు ప్రమాదంలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ శివారులో కుంట కింద ఏర్పాటు చేసిన వెంచర్ వల్ల రైతుల పంట పొలాలు నీట మునిగాయి. వెంచర్ ఏర్పాటు చేసిన తర్వాత కుంట మత్తడి వెళ్లేందుకు చిన్న మోరీ లాగా ఏర్పాటు చేశారు. అయితే బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో వచ్చిన వరద వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో సమీప పొలాలన్నీ మునిగిపోయాయి. దీంతో తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిమ్మాపూర్ నుంచి పోరండ్ల, వచ్చునూర్ నుంచి జోగుండ్ల, పోలంపల్లి నుంచి మొగిలిపాలెం వెళ్లే రోడ్లలో వచ్చే వరద కల్వర్టుల వద్ద భారీగా వస్తున్నడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో హై లెవెల్ వంతెనలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉమ్మడి నిజామాబాద్ రైతులపై దెబ్బ

నిజామాబాద్: ఉమ్మడి నిజామాబాద్ ప్రజలు, రైతులు మొంథా తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయారు. వరుసగా ఇది రెండోసారి భారీ వర్షాలు కురవడంతో అన్నదాతలు కుదేలయ్యారు. ఉమ్మడి జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిసి పోవడం ఒక ఎత్తయితే, కోయకుండా పొలాల్లో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న మొత్తం నీటిపాల య్యింది. దీంతో వీరు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలు, కల్లాలు, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం కొట్టుకుపోగా పలుచోట్ల తడిసి ముద్దయ్యింది. కొన్నిచోట్ల ఆరబెట్టి కొనుగోలుకు సిద్ధం చేసిన ధాన్యం భారీ వర్షాలకు పూర్తిగా తడిసి మొలకలు వస్తున్నాయి. వరదలో వడ్లు కొట్టుకుపోయాయి. కొందరు రైతులు చేసేదేమిలేక ఆరబెట్టిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందేమో అన్న ఆరాటంతో కంట తడిపెడుతున్నారు.

డిచ్‌పల్లి, బోధన్, ధర్పల్లి, లింగంపేట, నాగిరెడ్డిపేట తదితర మండలాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వడ్ల కుప్పల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట విక్రయించడానికి కేంద్రానికి తీసుకువచ్చి ఆరబెడితే వర్షం కారణంగా పూర్తిగా తడిసిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కోతకు వచ్చిన ధాన్యం రాలిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షంలో తడవకుండా ఉండడానికి నానా తంటాలు పడ్డారు. తడిసిన ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేక పోవడంతోనే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు రైతులు తెలిపారు. ధాన్యం తడవకుండా అధికారులు వెంటనే టార్పాలిన్లు అందించివుంటే నష్టం ఇంతగా ఉండేది కాదన్నారు. ధాన్యం రంగు మారడంతో పాటు మొలకలు వచ్చే అవకాశం ఉన్నదని, అధికారులు స్పందించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తూకం ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై ఆరబెట్టుకున్న ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని మళ్లీ ఆరబెట్టుకుందామంటే మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ ప్రకటించింది. చేతికి వచ్చిన పంట వర్షార్పణం కావడంతో తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడుస్తున్నా సొసైటీ సిబ్బంది టార్పాలిన్లు ఇవ్వడంలేదని ఆగ్రహించిన అన్నదాతలు ఆందోళన చేపట్టారు. కోటగిరి మండల కేంద్రంలో సహకార సంఘం గోదాం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం కోటగిరి–పొతంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సొసైటీ సిబ్బంది తీరుపై నిరసన వ్యక్తంచేశారు. సహకార సంఘం సిబ్బంది చిన్న రైతులను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికే ధాన్యం విక్రయించుకున్న పెద్ద రైతులకు అవసరం లేకున్నా టార్పాలిన్లు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. చిన్న రైతులకు చెందిన ధాన్యం వర్షాలకు తడిసి, మొలకలు వస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో ఎడాపెడా కురుస్తోన్న వానలతో రైతు పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వానాకాలం సీజన్ ముగిసినప్పటికీ వానలు వీడక పోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. చేతికి వచ్చిన పంటను కోయలేక అనుకూల వాతావరణం కోసం ఎదురు చూస్తున్నారు. వరి కోసిన రైతులంతా తేమ శాతం తగ్గించుకునేందుకు రోడ్లపై పాట్లు పడుతున్నారు. పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే సిబ్బంది నిర్వాకంతో ధాన్యం వర్షానికి తడిసి పోతోంది. టార్పలిన్ కవర్లు సరిపడా అందుబాటులో పెట్టకపోవడంతో సమస్య ఎదురవుతోందని వాపోతున్నారు. గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలంటూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. కోసిన ధాన్యాన్ని ఆరబెట్టు కునేందుకు కల్లాలు లేకపోవడంతో చాలా మంది రోడ్లపై కుప్పలు పోస్తున్నారు. ఆకస్మికంగా కురిసే వానలతో ధాన్యం తడిసి పనికి రాకుండా పోతోంది. తేమ శాతం పేరుతో కేంద్రాల్లో కొనుగోళ్లకు ససేమిరా అంటుండడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కొనుగోళ్లు జరిగినప్పటికీ ట్యాబ్ ఎంట్రీ సరిగా లేకపోవడంతో నిజామాబాద్ జిల్లాలో రూ.170కోట్లు చెల్లింపులు జరగాల్సి ఉన్నది. కామారెడ్డి జిల్లాలో రూ.30కోట్లు మేర పెండింగ్ ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.275కోటు విలువ చేసే 1.15లక్షల మెట్రిక్ టన్నులు మేర ధాన్యాన్ని సేకరించారు. ఇందులో 6552 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, 1.08లక్షలు సన్న రకం ధాన్యం ఉంది. 704 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేయగా ఇప్పటి వరకు 657 కేంద్రాలు ప్రారంభమయ్యాయి. 354 సెంటర్లకు ధాన్యం రాక మొదలవ్వగా కొనుగోలు షురూ అయ్యా యి. 3218 మంది రైతులకు రూ.100కోట్లు చెల్లింపులు పూర్తయ్యాయి. మిగిలిన ధాన్యానికి చెల్లింపులు జరగాలంటే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి. పీఏసీఎస్, ఐకేపీ సెంటర్లలో సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా నమోదు పక్రియ సత్వరం జరగడం లేదు. ఫలితంగా రైతుకు కనీస మద్ధతు ధర

జమ కావడానికి జాప్యం జరుగుతోంది. కామారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 2,500 మంది రైతుల నుంచి 20వేల మెట్రిక్ టన్నులు వరకు ధాన్యాన్ని సేకరించారు. ఇందులో 6వేల మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, మిగిలినది సన్న రకం ధాన్యం ఉంది. 190 ఐకేపీ, 233 పీఏసీఎస్ కేంద్రాలను ప్రారంభించారు. ప్రస్తుతం 124 చోట్ల కొనుగోళ్ల సందడి నెలకొన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. కామారెడ్డిలో రూ.40కోట్లు విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేయగా రూ.12కోట్లు మేర కనీస మద్ధతు ధరకు చెల్లింపులు పూర్తి చేశారు.

# వరద సహాయక చర్యల్లో వైఫల్యం !



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అజారుద్దీన్‌కు మంత్రి పదవి..ఈ రెండే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో ఉన్నాయా అన్న అనుమానం కలుగుతోంది. మెంథా తుఫాన్‌తో రాష్ట్రం విలవిల్లాడినా, వరంగల్ నగరం మునిగి ప్రజలంతా నీటి పాలయినా ఎక్కడా సహాయక చర్యలు సక్రమంగా లేవు. రెండు రోజులపాటు, ఇల్లూ వాకిలి వదిలి వెళ్లిన ప్రజలు ఇంటికి వచ్చే వరకు సర్వం కొట్టుకు పోయింది. అయినా వారి ఇళ్లను శుభ్రం చేసు కోవాలంటే నీరు లేదు. తాగడానికి నీళ్లు లేవు. భోజనం సంతగి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఉన్నదంతా ఊడ్చుకుపోయినా వారిని ఆదుకునేందుకు ఎవ్వరూ కానరాలేదు. గోపాలపురం, భీమారం పరిధిలోని కాలనీ ప్రజల వ్యధ అంతాఇంతా కాదు. ఎపిలో సిఎం చంద్రబాబు, ఆయన మంత్రులు, అధికారులు నిముష నిముషానికి సమీక్షించి ప్రజలకు అండగా నిలిచారు. తుపాన్ తీరం దాటిన తెలవారే చంద్రబాబు బాధజత ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రులు పర్యటించారు. కానీ ఓరుగల్లులో అలాంటి పరిస్తితి కానరాలేదు. తెలంగాణలో మాత్రం అలాలేదు. మంత్రులు అందరూ జూబ్లీహిల్స్‌లో ఊరేగితే రాష్ట్రంలో పాలన పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏంటని వరంగల్ ముంపు ప్రాంతాలను చూస్తే అర్థం అవుతుంది. మంత్రులు కోరుకుంటే హెలికాప్టర్లు వస్తాయి.. ప్రజలు ఆపదలో ఉంటే మాత్రం రావా అని ప్రజలే నిలదీస్తున్నారు. హనుమకొండ, జులైవాడలో భారీగా కురిసిన వర్షానికి నీట మునిగిన కాలనీలతో పాటు అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించేందుకు మంత్రులు ఎవ్వరూ రాకపోవడం వింతే. మొంథా వరద బీభత్సంతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు నీటి మునిగి, నగరం జల దిగ్బంధం అయింది. నిత్యావసర వస్తువులు సహా, విలువైన టీవీ, బీరువాలు సైతం నీట మిగిని ఆస్తి నష్టం వాటిల్లింది. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీటమునిగిన ఇళ్లల్లోనే గడిపారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా గ్రహించి అంచనా వేయడంలో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తక్షణమే నీటి మునిగిన ప్రాంతాల్లో ఆస్తి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది.సమ్మయ్య నగర్ పూర్తిగా నీట మునిగి ప్రజలు సర్వం కోల్పోవడం జరిగింది. ఆవులు, గేదెలు, పశువులు అరుస్తూ వరదల్లో కొట్టుకుపోవడం వాటి యజమానులను కలిచి వేసింది. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా వాటిల్లే ప్రమాదం ఉంది. మొంథా తుఫాన్ దూసుకొస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినాముందస్తు చర్యలు తీసుకోవడంల ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సమయంలో ఒక్క జిల్లాకు ఒక్కో మంత్రి ఇంచార్జీగా ఉండి.. వరద ప్రాంత ప్రజలకు రక్షణగా ఉండాలి. ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న వారితో సహా జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజల జీవనం కూడా దుర్భరంగా మారింది. శివనగర్, మైసయ్య నగర్, ఆర్ఎస్ నగర్, చింతల్ ప్రాంతాల్లోని అనేక కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. ముఖ్యంగా శివనగర్ మరియు మైసయ్య నగర్లలోని ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు అన్నీ నీటిలో తడిచి ముద్దయ్యాయి. రాత్రంతా నిద్రలేని రాత్రులు గడిపి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వరద బాధితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు శివనగర్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లో బల్దియా పారిశుధ్య కార్మికులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లమీద, డ్రైనేజీ, నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో భీభత్సం సృష్టించిన మొంథా తుఫాన్ అన్నదాతల ఆశలపై పిడుగు

పాటుగా మారింది. చేతికొచ్చిన పంటలు నేలపాలు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. కేవలం పంటలే కాక, లోతట్టు ప్రాంతాల ప్రజల జీవితాలు కూడా వరదనీటిలో చిక్కుకుపోయాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్‌లోని విలీన గ్రామాల రైతులను తుఫాన్ నిండా ముంచింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తూ పూర్తిగా నేలకొరిగాయి. అలాగే, ఖిలా వరంగల్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వందల ఎకరాల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయల తోటలు ఏకంగా 6 అడుగుల నీటి కింద మునిగిపోయాయి. కోట ప్రాంతంలో రైతులు తమ సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. కళ్ల ముందు పంట నాశనం కావడంతో, వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి సాగు చేసిన పంట వారం రోజుల్లో చేతికి వస్తది అనుకున్న అన్నదాతల ఆశ ఆడియోసలైంది. మొత్తం తుఫాన్‌కు ఆహుతి కావడంతో, ఆపదలో ఉన్న తమను ఆదుకోవాలని, కనీసం పెట్టుబడికైనా సాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే శుక్రవారం వరంగల్ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డి వస్తున్నారు. అయితే మంత్రులు ఇటుపై దృష్టి పెట్టి ముందస్తు హెచ్చరికలు చేసివుంటే..ప్రజలను సరుక్షిత ప్రాంతాలకు తరలించివుంటే నష్టం తగ్గించగలిగే వారు. ఇప్పటికైనా ఆపన్నులను ఆదుకోవాలి. సర్వం కోల్పోయిన వారికి వంటసామాన్లు సహా అన్ని కొని ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలి.తడిసిన ధన్యం వెంటనే కొనుగోలు చేయాలి.




# ఒంగోలు పట్టణ వ్యాపారుల లబోదిబో

## వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన సరుకు

## ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు

ఒంగోలు: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు ఉమ్మడి ప్రకాశం జిల్లాను అతలాకుతలం చేశాయి. అన్నదాతలతో పాటు, సామాన్యులు కూడా దెబ్బతిన్నారు. ముఖ్యంగా వీధి వ్యాపారుల అవస్థలు చెప్పలేం. ఒక్కొక్కరిదీ ఒక్కో దీనగాధగా ఉంది. చిరు వ్యాపారులను తుఫాన్ వర్షం నిలువునా ముంచింది. జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలో ఊహించని విధంగా భారీఎత్తున వరద నీరు ముంచెత్తడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. కిరణా సామగ్రి విక్రయదారులు, దర్జీలు, తినుబండరాలు అమ్మేవారు, మోటారు మెకానిక్‌లు ఇలా చేతివృత్తులదారులందరూ తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు. అల్పపీడనం, అనంతరం మొంథా తుపాను ప్రభావంతో గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలతో వ్యాపారాలు అంతంతమాత్రంగా సాగాయి. వర్షాలకు జన సంచారం తగ్గి అమ్మకాలు సాగక చిరు వ్యాపారులకు పూట గడవని పరిస్థితి నెలకొంది. తొలుత ఎలాంటి

వరద లేకపోవడంతో ఎప్పుడూ వచ్చే మాదిరి వరద నీరు వచ్చి పోతుందని పెద్దగా జాగ్రత్తలు తీసుకోలేదు. చాలామంది సామగ్రి సర్దుకోలేదు. చాలామంది దుకాణం ఒకచోట, నివాసం మరోచోట ఉండటంతో సామగ్రిని భద్రపరచుకోలేకపోయారు. భారీఎత్తున వరద నీరు చుట్టుముట్టేయడంతో దుకాణాల్లో నీరు చేరింది. దీంతో సామగ్రి పూర్తిగా తడిసిపోయి ఎందుకూ పనికిరాకుండాపోయాయి.వరదతో దుకాణంలో బురద మేటలు వేసిందని, దీంతో తీవ్రంగా నష్టపోయినట్లు వివరించారు. వస్తువులను తయారు చేసే చిన్న ఖార్ఖానాలను వరద నీరు ముంచెత్తడంతో వారంతా నష్టపోయారు. ప్రధానంగా ఒంగోలు నగరంలోని పోతురాజు కాలువను ఆనుకుని ఉన్న కాలనీల్లో చిరు వర్తకులకు తీవ్ర నష్టం ఎదురైంది. నష్టాన్ని పరిశీలించి తమకు సాయం చేయాలని వారంతా కోరుతున్నారు. ఒంగోలు నగరం మెంథా దెబ్బకు జలవిలయాన్ని సృష్టించంది. నగరం మొత్తం నీట మునిగింది. దీంతో చిన్నాచితక వ్యాపారాలు చేసేవారి సామాగ్రి నీట మునిగిపోవడం లేదా కొట్టుకుపోవడం జరిగింది. బలరాం కాలనీకి వెళ్లే దారిలో వంతెన వద్ద సమోసాలు హోల్‌సేల్‌గా విక్రయించే దుకాణంలో పిండి బస్తాలు తడిచిముద్దయి పనికి రాకుండాపోయాయి. ఇదే ప్రాంతంలో

పాత సామగ్రి కొనుగోలు దుకాణంలోని మొత్తం సరకు కొట్టుకుపోయినట్లు వ్యాపారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు వర్షం కురిసినా మోకాలి లోతున నీళ్లు వస్తుంటాయని, ఆమేర జాగ్రత్త పడతామని ఈసారి ఊహించని విధంగా వరద ముంచేసిందని ఓ కిరాణా వ్యాపారి వాపోయారు. ఇటీవల కాలంలో ఇంత వరద తామెప్పుడూ చూడలేదని పలువురు కన్నీటిపర్యంతమయ్యారు.

# వర్షాలతో అంటువ్యాధులు రాకుండా చర్యలు

## ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో మందులు

నల్గొండ: ఇటీవలి వర్షాల వల్ల అంటు వ్యాధులు ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా ఎపిడమిక్ సెల్, రెస్క్యూ టీంలను ఏర్పాటు చేశామని నల్గొండ జిల్లావైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ వెల్లడించారు. డివిజన్ల వారీగా జిల్లా కార్యాలయంలో టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీల్లో వైద్యులకు సెలవులు రద్దు చేశామని, అత్యవసర సేవలు అందించేందుకు పాము, తేలుకాటుకు సంబంధించిన ఔషధాలు సిద్ధంగా ఉంచామన్నారు. డెంగీ, జ్వరాలు రాకుండా కాచిచల్లార్చిన నీటిని తాగాలి. వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తలు పాటించాలన్నారు. మూడు జిల్లాసుపత్రుల్లో రోగులు చికిత్స కోసం వచ్చినా తగిన ఏర్పాట్లు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఎక్కువగా జ్వరాలు, దగ్గు, జలుబు వంటి అంటువ్యాధులతో పాటు పదుల సంఖ్యలో రైతులు పాము, తేలుకాటుకు గురైనవారు ఉన్నట్లు పేర్కొన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో సరిపడా అత్యవసర మందులు అందుబాటులో ఉంచారు. పల్లె, బస్తీ దవాఖానాల్లోని వైద్యులకు నవంబరు 3 వరకు అత్యవసర పరిస్థితుల్లో తప్ప సెలవులు రద్దు చేశారు. ఇకపోతే మొంథా తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో కొన్ని రహదారులు ఛిద్రమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా .. శిథిలమైన పాత భవనాలు, ఇళ్లు నేలమట్టమయ్యాయి. ప్రధానంగా సూర్యాపేట– వరంగల్ ప్రధాన రహదారిపై నెమ్మికల్ వద్ద రహదారి కోతకు గురికావడంతో రాకపోకలు నిలిచాయి. దీంతో అధికారులు చివ్వెంల–ఏపూరు మీదుగా ఖమ్మం రోడ్– వరంగల్‌కు భారీ, చిన్నతరహా వాహనాలను మళ్లించారు. చింతలపాలెం–దొండపాడు వద్ద 100 మీటర్ల వరకు రహదారిపై కోత పడటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. యాదాద్రి జిల్లాలోని రుద్రవెల్లి– జూలూరు, బొల్లేపల్లి–సంగెం గ్రామాల మధ్య వరద ఉధృతి తగ్గే వరకు రాకపోకలు నిలిపివేశారు. నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం

చందంపేట మండలంలోని 12 గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. మూడు జిల్లాల్లో 30 ఇళ్లు పూర్తిగా, 53 ఇళ్లు పాక్షికంగా నేలకూలాయని కలెక్టరేట్‌లోని విపత్తు, స్పందనల శాఖలోని కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ అధికారులు వెల్లడించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 39 ప్రాంతాల్లో 13.46 కి.మీ మేర రహదారులు దెబ్బతిన్నాయి. 25 చోట్ల రహదారులపై అంతరాయం ఏర్పడింది. మొత్తం రూ.70.46 లక్షల నిధులతో మరమ్మతులు చేసేందుకు రహదారులు, భవనాల శాఖ అధికారులు తాత్కాలిక అంచనాలు ప్రతిపాదించి.. శాశ్వత మరమ్మతులకు సుమారు రూ.20.8 కోట్లు అవసరమవుతాయని ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు.



# మహాకాళిగా కన్నడనటి భూమిశెట్టి

తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబవుతోంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ చిత్రంలో మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి నటించనున్నట్లు తెలిపారు. 'విశ్వంలోనే అత్యంత శక్తిమంతమైన సూపర్ హీరోలు రానున్నారు' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. భూమి శెట్టి ఇటీవల 'కింగ్డమ్'లో కనిపించిన విషయం తెలిసిందే. అందులో సత్యదేవ్ భార్యగా ఆమె అలరించారు. ఇక 'మహాకాళి' షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తయినట్లు సమాచారం . ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా (ం÷ఖబరజా। ఐరజీనినిజీ) శుక్రాచార్యుడిగా నటిస్తున్నారు. గతంలో ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ (ఖసజీబజీనిబిర ÷ఎజీసపజీ) మాట్లాడుతూ.. మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు




# రాజమౌళి-మహేశ్‌బాబు కాంబో

రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా ఒక సినిమా రూపొందుతోంది. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాని 'ఎస్ఎస్ఎంబి 29' అని, గ్లోబ్ ట్రాట్టింగ్ మూవీ అని రకరకాలుగా పిలుస్తున్నారు. అయితే ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమం చాలా సీక్రెట్‌గా జరిపించారు రాజమౌళి. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్లో చాలా సీక్రెట్‌గా, పగడ్బందీగా ఓపెనింగ్ జరిపి, ఆ రోజు నుంచే కొన్నాళ్లపాటు షూటింగ్ కూడా జరిపారు. ఇటీవలే ఒక షెడ్యూల్ షూటింగ్ కోసం కెన్యా కూడా వెళ్లి వచ్చింది టీమ్. ఇప్పుడు ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, నవంబర్ 15వ తేదీన హైదరాబాద్ వేదికగా ఈ సినిమాకి సంబంధించి ఒక పెద్ద ఈవెంట్ నిర్వహిస్తున్నారు రాజమౌళి. కే.ఎల్. నారాయణ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి విజయేంద్ర ప్రసాద్ కథ అందించారు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఈవెంట్‌లో సినిమాకి సంబంధించిన అనేక విషయాలను వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా రాజమౌళి తన సినిమాలు మొదలుపెట్టేముందు ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, సినిమా ఎలా ఉంటుందో ముందే చెప్పేస్తారు. కానీ ఈ సినిమా విషయంలో మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నారు. అయితే ఇప్పుడు ఈవెంట్ నిర్వహించడానికి కారణం ఏంటి అనేది మాత్రం తెలియదు. నవంబర్ 15వ తేదీ జరగాల్సిన ఈవెంట్‌కు సంబంధించి ఇప్పటినుంచే ఏర్పాట్లు ప్రారంభమైనట్లుగా సమాచారం

# నా నటనకు రిటైర్మెంట్ లేదు

మాస్ జాతర హీరో రవితేజ

'మాస్ జాతర' అంటూ ఆడియన్స్‌ను అలరించడానికి సిద్ధమయ్యారు హీరో రవితేజ. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో రవితేజ ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చినట్లు తెలిపారు. నటనకు రిటైర్మెంట్ తీసుకోను. నా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉంటాను. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. అందుకే అవి నన్ను ప్రభావితం చేయవని రవితేజ తెలిపారు. ఈ సినిమా కొంచెం ఆలస్యమైంది. దీని చిత్రీకరణలో నాకు కొన్ని గాయాలు అయ్యాయి. వాటి కారణంగానే చాలాసార్లు వాయిదా పడింది. సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నాం, తర్వాత వేసవిలో రావాలనుకున్నాం, వినాయక చవితికి రిలీజ్ చేద్దాం అనుకున్నాం.. ఆ తేదీలేవీ కుదర్లేదు. ఇన్ని రోజులకు విడుదల చేస్తున్నాం. ఇదే సరైన సమయమని అనుకుంటున్నా. ఏది జరిగినా మన మంచికే. నా కెరీర్‌లో సినిమా ప్రారంభించిన తర్వాత ఇంత ఆలస్యం ఎప్పుడూ కాలేదు. మొదటిసారి ఇలా జరిగిందన్నారు. జయాపజయాలను నేను పట్టించుకోను. నా పని చేస్తూ వెళ్తాను. ఎవరికైనా నేను ఇచ్చే సలహా ఇదే. మన పనిని వందశాతం కష్టపడి చేస్తూ వెళ్తే ఏదో ఒకరోజు దానికి తగిన ఫలితం వస్తుందని నమ్ముతాను. ఆత్మవిశ్వాసం తగ్గిపోతే ఏదీ సాధించలేరు. అన్నిటికంటే మనపై మనకు నమ్మకం ముఖ్యం.







# వశిష్ట మల్లిడిని లైన్‌లో పెట్టిన రవితేజ

టాలీవుడ్ యాక్టర్ రవితేజ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులు, ఫాలోవర్లను ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. భాను బోగవరపు డైరెక్షన్‌లో నటిస్తోన్న మాస్ జాతర నేటినుంచి థియేటర్లలో సందడి చేయనుంది. రవితేజ మరోవైపు కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్‌టీ 76 ప్రాజెక్ట్‌ను కూడా లైన్‌లో పెట్టగా.. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ రెండు సినిమాలు విడుదల కాకముందే రవితేజకు సంబంధించిన మరో ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. రవితేజ ఈ సారి చిరంజీవి డైరెక్టర్‌తో సినిమా చేసే ఎ÷-లాన్ చేస్తున్నాడన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారింది. ఇంతకీ అతడెవరనే కదా మీ డౌటు. బింబిసారతో సూపర్ హిట్ అందుకుని ప్రస్తుతం చిరంజీవితో విశ్వంభర తెరకెక్కిస్తున్న వశిష్ఠ మల్లిడి. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ ఇటీవలే రవితేజకు ఓ ఐడియా చెప్పాడని వార్తలు వస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ క్రేజీ కాంబోలో సినిమా ఒకే అవుతుందా..? అనేది ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే ఇప్పటికే రవితేజ, నవీన్ పొలిశెట్టి కాంబోలో సినిమా వస్తుందని.. పాపులర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈ ఇద్దరి కోసం ఓ కథ రెడీ చేశాడని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. మరి వశిష్ఠ డైరెక్ట్ చేయబోయేది ఈ ప్రాజెక్టేనా..? లేదంటే సెపరేట్ సినిమా ఉండబోతుందా..? అనేది తెలియాల్సి ఉంది.

# మార్చి 19న లాక్ చేసిన టాక్సిస్



'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ నటుడు యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్ యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు వార్తలు వచ్చాయి. సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండడంతో విడుదల తేదీ మారబోతుందని టాక్ వచ్చింది. అయితే ఈ రూమర్స్‌పై తాజాగా చిత్రబృందం స్పందిస్తూ.. విడుదల తేదీలో మార్పులు లేవంటూ ప్రకటించింది. చెప్పిన డేట్ ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కియార అద్వానీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# నేడు బాహుబలి: ది ఎపిక్ విడుదల

బాహుబలి-3పై ప్రేక్షకుల్లో ఉత్కంఠ

తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన 'బాహుబలి: ది బిగినింగ్' , 'బాహుబలి: ది కన్‌క్లూజన్ సినిమాలు ఇప్పుడు ఒకే వెర్షన్‌గా 'బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' టైటిల్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్స్ గురువారం రాత్రి నుంచే ప్రారంభం కానుండగా, అన్ని ఫార్మాట్లలో సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. కొద్ది రోజులుగా ' బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' చివర్లో బాహుబలి 3 పై ప్రకటన ఉంటుందంటూ ప్రచారం జోరుగా సాగింది. అయితే, నిర్మాత శోభు యార్లగడ్డ ఇప్పటికే ఈ రూమర్లపై క్లారిటీ ఇచ్చారు. బాహుబలి 3 ప్రాజెక్ట్ గురించి ఇంకా చాలా వర్క్ చేయాల్సి ఉందని, ప్రస్తుత ఎడిట్‌లో అలాంటి ఎలాంటి ప్రకటన లేదని ఆయన స్పష్టం చేశారు. బాహుబలి 3 ప్రస్తావన లేకపోయినా, ఓ సర్ప్రైజ్ మాత్రం ఉండవచ్చని శోభు ఇటీవలే సూచించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అదేంటో తెలుసుకోవడానికి అందరూ ఎదురు చూస్తుండగా, ఇప్పుడు రాజమౌళి పరోక్షంగా దానిపై క్లారిటీ ఇచ్చినట్లు కనిపిస్తోంది. 'బాహుబలి: ది ఎపిక్' ప్రమోషన్స్‌లో భాగంగా విడుదలైన రాజమౌళి, ప్రభాస్, రానా చిట్‌చాట్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గంటకుపైగా నిడివి గల ఈ వీడియోలో సినిమా వెనుక జరిగిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్'లో అవంతిక లవ్ స్టోరీ, కొన్ని పాటలు, కొన్ని సన్నివేశాలు కటింగ్‌లో తొలగించాం. కథాంశాన్ని మరింత సూటిగా చూపించడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. అలాగే, అందరూ బాహుబలి 3 వస్తుందని అనుకుంటున్నారని ప్రస్తావిస్తూ, అది కాదు అని స్పష్టంచేశారు. కానీ, ఒక స్పెషల్ సర్ప్రైజ్‌ను మాత్రం కన్ఫర్మ్ చేశారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,